


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 20 ఆగస్టు 2025

పేజీలు - 08



# కృష్ణమ్మతో.. జలకళ!



## గండికోటకు భారీగా చేరిన వరద జలాలు

### పూర్తి కెపాసిటీ 26.85 టీఎంసీలు .. ప్రస్తుతం 20.140 టీఎంసీల నిల్వ

### అనుబంధ ప్రాజెక్టులకు నీటి తరలింపు

### సీబీఆర్‌కు వెయ్యి క్యూసెక్కులు, పైడిపాళెంకు 550 క్యూసెక్కులు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

అల్పపీడనం కారణంగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు శ్రీశైలం జలాశయం నిండు కుండలా మారింది. దీంతో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. ప్రధాన రిజర్వాయర్లలో చెప్పుకోతగ్గస్థాయిలో నీరు చేరింది. ప్రధానంగా పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి గోరకల్లుకు.. అక్కడి నుంచి అవుకు రిజర్వాయర్ మీదుగా కృష్ణా జలాలు గండికోట ప్రాజెక్ట్‌కు చేరుతున్నాయి. జీఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ ద్వారా 11,500 క్యూసెక్కులు చొప్పున వచ్చి చేరుతోంది. క్రమంగా ఈ ప్రవాహాన్ని ఇరవై వేల క్యూసెక్కులకు పెంచే అవకాశం ఉంది.

వారం రోజులుగా అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కృష్ణమ్మ పరుగులు తీస్తూ గండికోటకు చేరుతుండటంతో జలాశయంలోని నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. అనుబంధ జలాశయాలకు నీటి తరలింపు మిగతా 2పేజీలో

రాయలసీమ జోన్ పరిధిలో ....

# సిఐలు బదిలీలు



కడప క్రైమ్ మేజర్ న్యూస్: రాయలసీమ జోన్ పరిధిలో పలువురు సీఐలకు స్థాన చలనం కల్పిస్తూ కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్ మంగళవారం ఉత్తరంలో జారీ చేశారు, జోన్ పరిధిలో 13 మంది సిఐ లను బదిలీ చేశారు, కడప విఆర్ లో ఉన్న సుబ్బారావును కడప టూ టౌన్ కు వి ఆర్ లో ఉన్న కృష్ణయ్య ను బద్వేల్ రూరల్ సర్కిల్ కు, నాగభూషణం బద్వేల్ రూరల్ సర్కిల్ నుండి చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్ కు, శివ శంకర్ నాయక్ ను చింతకొమ్మదిన్నె నుండి స్పెషల్ బ్రాంచ్ 2 అలాగే స్పెషల్ బ్రాంచ్2 లో ఉన్న భాస్కర్ రెడ్డిని స్పెషల్ బ్రాంచ్ 1 బదిలీ చేశారు, స్పెషల్ బ్రాంచ్1లో ఉన్న పురుషోత్తమరాజును ఎస్సీ,ఎస్టీ సెల్‌కు వేణుగోపాల్ ఎస్టీ ఎస్సీ సెల్ నుండి పొద్దుటూరు 3 టౌన్‌కు గోవింద్ రెడ్డి పొద్దుటూరు త్రీ టౌన్ నుండి కడప వి ఆర్ కు జీవన్ గంగనాథ్ బాబు నంద్యాల విఆర్ నుండి డిసిఆర్బి నంద్యాలకు పూల రామకృష్ణను నంద్యాల డిసిఆర్‌పి నుండి సిసిఎస్ కర్నూల్ కు అలాగే నాగశేఖర్ సిసిఎస్ కర్నూల్ నుండి డిప్యూటేషన్ ఇంటలిజెంట్ డిపార్ట్మెంట్ కు రామయ్య నాయుడు డిటిసి కర్నూల్ నుండి కర్నూల్ మహిళా పోలీస్ స్టేషన్ అబ్దుల్ గౌస్‌ను కర్నూల్ మహిళా పోలీస్ స్టేషన్ నుండి డిటిసి కర్నూల్ కు సిఐ గా బదిలీ చేస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు, ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో త్వరగా బాధ్యతలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

యూరియా వినియోగంపై ప్రత్యేక

# దృష్టి సారించాలి!

### రైతులకు ఎలాంటి యూరియా కొరత లేదు

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : జిల్లాలో వ్యవసాయ అవసరాల నిమిత్తం ప్రభుత్వం సరఫరా చేస్తున్న యూరియాను.. అక్రమంగా విక్రయించడం లేదా ఇతర అవసరాలకు మళ్లించినా.. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హెచ్చరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ లోని తన ఛాంబర్ లో టెక్నికల్ గ్రేడ్ యూరియా నత్రజని వనరుగా ఉన్న సబ్సిడీ యూరియాను పరిశ్రమల అవసరాలకు మళ్లిస్తున్నారన్న విషయమై.. వ్యవసాయ, సంబందిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించి, వ్యవసాయంతో పాటు యూరియాను వినియోగిస్తున్న పలు పరిశ్రమలను గుర్తించి, వారి అవసరాలకు ఎక్కడి ..మిగతా 2పేజీలో

మాజీ సైనికుల కోసం న్యాయ సేవల

# క్లినిక్ ప్రారంభం

### ఎన్ఎ ఎస్ఎ వీర్ పరివార్ సహాయత యోజన - 2025 ప్రారంభించిన సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ యామిని




యూరియా అధిక ధరలకు అమ్మితే

# కేసులు నమోదు

### ఏవో దేవి పద్మలత



## మాజీ సైనికులకు ఉచిత న్యాయసేవలు

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌ రవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు కడప నగరం చెన్నై షాపింగ్ మాల్ వెనుకనగల "జిల్లా సైనిక బోర్డు" నందు మాజీ సైనికుల కోసం "న్యాయ సేవల క్లినిక్"ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్సా వీర్ పరివార్ సహాయత యోజన 2025 మాజీ సైనికుల కోసం న్యాయ సేవలు క్లినిక్ ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. న్యాయ సంబంధ సమస్యల పరిష్కారం కొరకు ఈ క్లినిక్లను సందర్శించవచ్చు నన్నారు. ఈ క్లినిక్‌ల నందు ఒక ప్యానల్ న్యాయవా, ఒక పారా లీగల్ వాలంటరీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వీరు ప్రతి సోమ వారము మరియు శుక్రవారాలలో ఈ క్లినిక్ నందు ఉండి మాజీ సైనికుల యొక్క సమస్యలను తెలుసుకుని వారికి తగు సలహాలను ఇవ్వడం జరుగు తుందని లేదా ఏదైనా సమస్యలుంటే అర్జీలను తీసుకుని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకుని వెళ్లడం జరుగుతుంద న్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారు సమస్యలు కనుగు ణంగా సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కార దిశగా వెళ్లడం జరుగుతుంది మరియు పరిష్కార దిశగా తగు సూచనలు సలహాలు ఇవ్వ డం జరుగుతుందన్నారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము మొదలగు అంశాలను తెలియజేయడం జరిగినది. ఏవైనా సమస్యలు ఉం టే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లు ఎమ్ శాంత, ఎన్.చంద్రకాంతమ్మ, ఎం.వినయ్ కుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.మనోహర్, ఎం సౌజన్య, ఎన్. నీలకం ఠేశ్వర రెడ్డి, షేక్ అక్బర్ అలీ, ఏఎస్.రవితేజ, కడప మాజీ సైనికుల సంక్షేమ బోర్డు వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రెటరీ ఆర్ సుధాకర్ రెడ్డి, పారా లీగల్ వాలంటరీ బివి గోపాల్ రెడ్డి, మాజీ సైనికులు పాల్గొన్నారు.

## యూరియా అధిక ధరల కమ్మితే కేసులు నమోదు చేస్తాం

చాపాడు, మేజర్‌న్యూస్ : చాపాడు మండలంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం మైదుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణమూర్తి మరియు మండల వ్యవసాయ అధికారి దేవి పద్మలత ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించడం జరిగింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో చాపాడు మండలంలో వరి నాట్లకు యూరియాకు అధిక డిమాండ్ ఉన్న నేపథ్యంలో, డీలర్లు రైతులకు యూరియాను అధిక ధరలకు అమ్ముతున్నారని అట్ల అమ్మిన వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అదేవిధంగా యూరియా స్టాక్ ను గోడౌన్ ను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం ఏవో మాట్లాడుతూ రైతులు మోతాదుకు మించి యూరియాను వరికి వేయడం తగదని తెలియజేయడం జరిగింది. రైతులకు యూరియా అందుబాటులో ఉంది కావున రైతులు దఫాల వారీగా యూరియాను కొనుగోలు చేయాలని పత్రి కా ముఖంగా తెలియజేయజేశారు.

## కేజీబీవీ పాఠశాలల్లోని కాంట్రాక్ట్ సిబ్బంది గోడు పట్టించుకోవాలి : ఏఐటీయూసీ

కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : కడప జిల్లాలో కేజీబీవీ పాఠశాలల్లో కాంట్రాక్టు పద్ధతిన పది నెలల క్రితం నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేసుకొని పనులు చేయించుకుంటూ 9 నెలలుగా జీతాలు కోసం అనేక పర్యాయాలు స్పందన కార్యక్రమంలోనూ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు సర్వ శిక్ష అభియాన్ అధికారులు చుట్టూ తిరిగి విన్నవించిన గోడు పట్టించుకునే నాథుడే లేరని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి బాదుల్లా ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం స్థానిక వైయస్సార్ కడప కలెక్టర్ కార్యాలయం వద్ద కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందితో ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేతనాలు రాక రోడ్డున పడ్డ కుటుంబాలు అన్నం పెట్టె వారికీ ఆకలికేకలు కస్తూరిబా గాంధీ స్కూల్ లలో కుక్ లు అసిస్టెంట్ కుక్ లు వాచ్ మెన్ లు పార్ట్ టైమ్ టీచర్స్ కుటుంబాలు దుర్భర పరిస్థితిని ఎదురుకుంటున్నారని వీళ్ళ జీతాలు ఫైల్ కి సంబంధించి జిల్లా ఇంచార్జి మినిస్టర్ సవిత గారి సంతకం కావాలి అంటున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నోటిఫికేషన్ ద్వారా మెరిట్ మరియు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సంబంధించినటువంటి ఎమ్మెల్యేల రేకమండేషన్ లెటర్లు ఇచ్చినప్పటికీ జిల్లా కలెక్టర్ గారు అపాయింట్మెంట్స్ ఇచ్చిన 47 మంది వేతనాల కోసం ఎదురుచూడడం బాధాకరంగా ఉందన్నారు. విద్యార్థులకు ఆటంకం కలిగించకుండా విధులు నిర్వహించుకుంటూ వస్తున్న సిబ్బందికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు జోక్యం చేసుకొని వేతనాలు తక్షణమే అందేటట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు.

# కృష్ణమ్మతో జలకళ!

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్రియ కొనసాగుతోంది. ఫలితంగా ప్రధాన రిజర్వాయర్లు నీటితో తొణికిసలాడుతున్నాయి. గండికోట జలాశయం నుంచి నాలుగు గేట్ల ద్వారా ప్రస్తుతం మైలవరం ప్రాజెక్టుకు పది వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గండికోట ఎత్తిపోతల పథకం (జీకేఎస్ఐ-1)లో రెండు మోటార్ల ద్వారా 1,000 క్యూసెక్కులను సీబీఆర్ జలాశయానికి తరలిస్తున్నారు. అదేవిధంగా గండికోట ఎత్తిపోతల పథకం (జీకేఎస్ఐ) లోని అయిదు మోటార్ల ద్వారా 550 క్యూసెక్కులను పైడిపాళెం జలాశయానికి పంపుతున్నారు. శెట్టివారిపల్లె హెడ్ రెగ్యులేటర్ వద్ద జీఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ ద్వారా వామికొండ రిజర్వాయర్‌కు 350 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇలా గండికోట నుంచి అనుబంధ రిజర్వాయర్లకు నీటిని విడుదల చేయడంతో ఆయా ప్రాజెక్టులు కళకళలాడుతున్నాయి. కృష్ణా జలాలతో ప్రాజెక్టులు నిండుతుండడంతో జిల్లా రైతుల్లో ఆనందం నెలకొంది. రిజర్వాయర్లలో నేరు చేరుతుండటంతో భూగర్భజలాలు వృద్ధి చెందుతాయని అన్నదాతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సరైన వర్షాలు లేక ఇప్పటి వరకు బీళ్లుగా ఉన్న భూములు తిరిగి సస్యశ్యామలంగా మారుతాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గండికోట రిజర్వాయర్ పూర్తి కెపాసిటీ 26.85 టీఎంసీలు కాగా ప్రస్తుతం 20.140 టీఎంసీలున్నాయి. మైలవరం జలాశయం పూర్తి సామర్థ్యం 6.5 టీఎంసీ కాగా ప్రస్తుతం 5.194 టీఎంసీలు. పైడిపాళెం రిజర్వాయర్ కెపాసిటీ 6.0 టీఎంసీలు కాగా ప్రస్తుతం 4.607 టీఎంసీల నీరు చేరింది. అదేవిధంగా వామికొండ రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 1.658 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.886 టీఎంసీల నీరుంది. ఇక సర్వరాయసాగర్ రిజర్వాయర్ నీటి కెపాసిటీ 3.060 టీఎంసీలు కాగా ప్రస్తుతం 1.005 టీఎంసీలు, సీబీఆర్ పూర్తి సామర్థ్యం 10.22 టీఎంసీలు కాగా ప్రస్తుతం 4.825 టీఎంసీలున్నట్లు తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు..మరోవైపు జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. జూన్ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి ఈనెల 19 నాటికి జిల్లాలో 234.6 మి.మీటర్ల వర్షపాతం కురవాల్సి ఉండగా అందులో మంగళవారం ఉదయం వరకు 212.5 మి.మీటర్ల వర్షపాతం కురిసినట్లు తెలుస్తోంది. అయితే ఇంకా 9.4 మీ.మీటర్ల లోటు వర్షపాతం ఉంది. ఇందులో ఎర్రగుంట్ల మండలంలో 3.0 మి.మీటర్లు, దువ్వూరులో 1.8 మి.మీటర్లు, కొండాపురంలో 3.2, మైలవరంలలో 2.6, బి.మఠంలో 2.0, ప్రొద్దుటూరులో 1.6, జమ్మలమడుగులో 3.4, చాపాడులో 1.2, మైదుకూరులో 1.8, బద్వేల్లో 1.2, పోరుమామిళ్ల 23.2, కాశినాయన 6.0, కలసపాడు 11, బి.కోడూరులో 6.2, ముద్దనూరులలో 1.6, సింహాద్రి పురం 8.2, వేంపల్లి 3.2, వేముల 6.0, పెద్దముడియంలో 6.4, సిద్దవటంలో 3.6, కడపలో 2.2, కమలాపురంలో 2.4 మి.మీ వర్షపాతం నమోదైంది.

## యూరియా వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలి!

(మొదటి పేజీ తరువాయి)

నుండి యూరియాను కొనుగోలు చేస్తున్నారన్న వివరాలపై ఆరా తీయాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టరేట్ సూచనల మేరకు.. జిల్లాలో వివిధ రకాల పరి శ్రమల్లో తుది ఉత్పత్తుల కోసం నత్రజని సమ్మేళనాలను ఉపయోగిస్తున్నాయన్న విషయంపై సంబంధిత అధికారులు ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ చర్యలను ముమ్మరం చేయాలన్నారు. యూరియా సమ్మేళనాలను ముఖ్యంగా చక్కెర/మొలాసిస్‌ను ఆల్కహాల్‌గా మార్చే కిణ్వన ప్రక్రియలోను అలాగే ప్లైవుడ్ %d% పార్టికల్ బోర్డ్ పరిశ్రమలలో అంటుకునే పదార్థంగా, ఉపరితల పూత కోసం, అలాజీ డైయింగ్ యూనిట్లలో ఉపయోగిస్తారన్నారు. అంతేకాకుండా ప్రోటీన్ ప్రత్యామ్నాయంగా జంతువులు, కోళ్లకు మేతగా కూడా యూరియా సమ్మేళనాలను వినియోగిస్తుంటార న్నారు. అందుకు సంబంధించి జిల్లాలోని పౌల్ట్రీలు, లిక్కర్, మొలాసిస్, ప్లైవుడ్/రెసిన్ యూనిట్లు, అలాగే పెయింట్స్/వార్నిష్ ఉత్పత్తుల పరిశ్రమలపై వారిపై దృష్టి పెట్టాలన్నారు. ఆయా యూనిట్లని వ్యవసాయ శాఖాధికారుల అధికారుల సమన్వయంతో, సంబంధిత ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో కలిసి ప్ర త్యేక తనిఖీలను నిర్వహించాలన్నారు. పౌర సరఫరాలు, పరిశ్రమలు, కార్మిక, ఎక్సైజ్ కాలుష్య బోర్డు మరియు రవాణా వంటి సంబంధిత శాఖల అధికారులు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ చర్యల్లో భాగంగా సంబంధిత పరిశ్రమలను ఆకస్మికంగా తనిఖీ చేయాలన్నారు. అక్కడ యూరియాను వినియోగిస్తున్నట్లయితే.. ఎక్కడి నుండి కొనుగోలు చేశారు ? సాధారణ నిర్దేశిత ధర కంటే అధిక ధరలతో కొన ుగోలు చేశారా ? అన్న విషయాలను సేకరించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరిశ్రమలకు యూరియాను మళ్లించడం అనేది 1985 ఎరువుల (నియం త్రణ) ఉత్తర్వుల నిబంధన 25 ఉల్లంఘనకు దారితీస్తుందన్నారు. చట్ట విరుద్ధ మైన చర్యలకు పాల్పడేవారిపై చర్యలు తప్పవన్నారు. అక్రమంగా యూరియాను వినియోగిస్తున్నా, అధిక ధరలకు విక్రయిస్తున్నా, సంబంధిత సమాచారం కోసం జిల్లా వ్యవసాయ శాఖ వారు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్లకు ఫోన్ చేయవచ్చన్నారు. జిల్లాలో వ్యవసాయ అవసరాల నిమిత్తం ఇప్పటికే 7,186 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశామన్నారు. ప్రస్తుతం 3,366 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందని, మరో 4,368 మెట్రిక్ టన్నుల యూరియా కోసం ఇండెంట్ కూడా పంపించడం జరిగిందన్నారు. కాగా జిల్లాలో యూరియా, సంబంధిత ఎరువులకు ఎలాంటి కొరత లేదన్నారు. అలాగే.. ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకే ఎరువులను రైతులకు విక్రయించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రా నాయక్, ఏపి మార్క్ ఫెడ్ డిఎం పరిమళ జ్యోతి, కార్మిక శాఖ ఉప కమిషనర్ రంగరాజు, పశుసంవర్ధక అధికారి డా.అనుపమ, సివిల్ సప్లై అధికారి శిరీషా, డిఎం నాగసుధా, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ సుధా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముంచెత్తే మత్తు... బాల్యం చిత్తు...!

కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : కొంతమంది విద్యార్థులు చెడు వ్యసనాల వైపు పయనిస్తూ తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు, గాడిన పెట్టేందుకు ఉపాధ్యాయులు, పోలీసులు ప్రయత్నిస్తే వారికి ఎదురు తిరుగుతున్నారు, ఉపాధ్యాయులు దండిస్తే విద్యార్థుల తల్లిదండ్రులు వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు, దీంతో గురువులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి అన్నారు, ఈ విషయంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని కోరారు, మంగళవారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు నిరంతరం దృష్టి సాదించాలని ఆయన కోరారు,

**గురువులంటే గౌరవం లేదు..**

ఒకప్పుడు ఉపాధ్యాయులు కనిపిస్తే ఎదురు వెళ్లి వినయంగా నమస్కరించే వారు ఉపాధ్యాయులు దండించడం వల్లే తాము ప్రయోజకులం అయ్యామని అప్పటి విద్యార్థులు చెబుతుంటారు, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు పెద్దలు ఉపాధ్యాయులు అంటే చాలా మంది విద్యార్థులకు గౌరవం లేకుండా పోయింది, ఇందుకు కొంతమంది తల్లిదండ్రులు తీరే కారణమని తెలుస్తుంది, చదవకపోతే దండించిన పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులను బెదిరించడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి,

**నైతిక విలువలకు ప్రాధాన్యం..**

పాఠశాలలో విద్యార్థులకు నైతిక విలువల పట్ల అవగాహన పెంచాలి చదువుపై దృష్టి సాధించేలా చూడాలి, సమస్యలు ఎదురైతే వాటిని ఎలా ఎదుర్కోవాలో వారికి అవగాహన కల్పించాలి, జీవితమంతా సరదాలు, షికార్లు కాదు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగేలా ప్రోత్సహించాలి, పాఠశాలలు యాజమాన్యాలు ఎప్పటికప్పుడు విద్యార్థులను గమనిస్తూ వారి తల్లిదండ్రులను అప్రమత్తం చేయాలి,



**మొక్కలోనే తుంచేస్తే మేలు..**

ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల మంచి చెడులు గమనించి వారితో సమయం గడిపే పరిస్థితుల్లో తల్లిదండ్రులు లేకపోవడంతో వారు పక్కదారి పట్టేందుకు అవకాశం ఎక్కువగా ఏర్పడుతుంది అలా కాకుండా రోజు వారికోసం కొంత సమయం కేటాయించి స్నేహితులు దినచర్యల గమనిస్తూ ఉండాలి, ఖర్చులకు ఇస్తున్న సొమ్ము ఎలా వాడుతున్నారు గ్రహించాలి, పిల్లలు చెడు వ్యసనాల బారిన పడినట్లు తెలిస్తే కౌన్సిలింగ్ ఇప్పించాలి, ఎక్కువ సమయం వారితో గడపాలి విధిగా పాఠశాలకు వెళ్తున్నారా లేదా అని తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షించాలి,

**మత్తు పదార్థాలతో ఆరోగ్యానికి హానికరం**

సిగరెట్ల వల్ల క్యాటరాక్ట్ వినికిడి శక్తి కోల్పోవడం, జ్ఞాపకశక్తి కోల్పోవడం, నోరు, ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు వంటి సమస్యలు ఎక్కువగా వస్తాయి, మద్యం అధికంగా తీసుకోవడంతో కాలేయ వ్యాధులు గుండె జబ్బులు, క్యాన్సర్ వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి

**విద్యాలయాల్లో అవగాహన కల్పిస్తున్నాం**

మద్యం గొలుసు దుకాణాలపై నిఘా ఉంచాం, మైనర్లకు సిగరెట్లు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం, పాఠశాలలో సైబర్ డ్రగ్స్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నాం, మాదక ద్రవ్యాల అక్రమ వ్యాపారం, రవాణాను ప్రోత్సహించే వారిపై నిఘా పెట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

## వరి పంటలో ఉత్తమ యజమాని పద్ధతులు పాటించండి

### వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** వరి పంటలో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా దువ్వూరు 1 రైతు సేవా కేంద్రం పరిధిలోని రైతులతో మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డిసమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో కేసీ కెనాల్ నీళ్లు వచ్చినందువల్ల రైతులందరూ వరి సాగుకు సిద్ధమై ఉన్నారు. ప్రస్తుతం వరి నాట్లు వేస్తున్నారు, కావున 20-25 రోజుల వరి నారుమడిని పీకిన తర్వాత పైన జుట్లు కత్తిరించి వేర్లను క్లోరోపైర్ పాస్ లో10 ఎంఎల్ 1 లీటర్ నీటిలో కలిపిన ద్రావణంలో ముంచి నాటుకోవాలని తెలిపారు. చివరి దుక్కిలో ఒక బస్తా డిఏపి మరియు అర్ధబస్త యూరియా కలిపిన మిశ్రమాన్ని వాడుకోవలెను. పైపాటుగా యూరియా మరియు పొటాష్ పిలకల దశలో మరియు చిరు పొట్ట దశలో వేసుకొవాలని, నాటిన వెంటనే రెండు రోజుల వరకు నీళ్లు ఉంచి తర్వాత నీళ్లు పల్చగా పెట్టవలెను దీనివలన పిలకలు బాగా వేసి దుబ్బు బాగా కడుతుంది తూర్పు పడమర దిశలలో కచ్చితంగా కాలిబాటలు ఏర్పాటు చేసుకొనవలెను, పంట నమోదు చేసుకోవాలని వరి పంట, ఇతర పంటలు సాగైనా మొక్కజొన్న, మినుము,పసుపు ఉల్లి పంటలకు బీమా చేసుకునే అవకాశము ఈ నెల 31 తారీకు వరకు ఉన్నది, అన్నదాత సుఖీభవ పథకం రానివారికి ఆగస్టు 20 తారీకు వరకు ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉందని సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు గురు లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## లయోలా కళాశాలలో సంస్కృత సప్త హొత్సవం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల ఆగస్టు 19 లయోలా డిగ్రీ కళాశాలలో శ్రావణమాస సంస్కృత సప్తహ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమాన్ని సంస్కృత విభాగ అధ్యక్షులు డాక్టర్ గూడ సాయి నరేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ ఎల్.జో.జి.రెడ్డి ఆధ్వర్యంలో వారి అనుమతితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వక్తగా పెద్దపోతుల ఆంజనేయులు విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు ఆధ్యాత్మిక గ్రంథాల పరిచయం చేసి సంస్కృత భాషతో పాటు తెలుగు భాష యొక్క విశిష్టతను వివరించారు ఆయన ప్రసంగం విద్యార్థుల్లో సంస్కృత భాష పట్ల ఆసక్తిని రేకెత్తించింది, ఈ కార్యక్రమంలో లయోలా కళాశాల అధ్యాపకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు

### ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక ఆంజనేయ స్వామి దేవస్థానంలో సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం అర్చకుడు హరిప్రవీణ్ నేతృత్వంలో స్వామికి అభిషే కం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, అందరికీ శుభాలే జరగాలని, నూతన లక్ష్యాలను ఏర్పరచుకుని విజయవంతంగా చేరుకోవాలని ఆ స్వామిని వేడుకున్నామన్నారు.

## ఉచిత బస్సులో మహిళలకు నిబంధనలు సడలించాలి

### స్త్రీ శక్తి పథకం ఒక వరం లాంటిది: సిపిఐ.



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో ఆధార్ కార్డు, వివిధ రకాల గుర్తింపు కార్డ్‌లు ఒరిజినల్ చూపించాలని మహిళలను ఇబ్బంది పెట్టవద్దని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగుమస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవి కుమార్ బృందంతో బద్వేల్ ఆర్టీసీ డిఎం నిరంజన్‌కు పోరుమామిళ్లలోని ఆర్టీసీ బస్టాండ్‌లో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మహిళలు పడుతున్న ఇబ్బందులు ఆర్టీసీ డిఎం నిరంజన్‌కు తెలిపారు. పళ్లు విరగొట్టుకునేందుకు ఏ రాయి అయితే ఏంటి అన్న విధంగా ఉచిత బస్సు ప్రయాణానికి రకరకాల ఆంక్షలు ఎందుకని,ఆధార్ జిరాక్స్ చూసినా, ఒరిజినల్ అయిన పేరు మారుతుందా, నెంబర్ మారుతుందా అందుకు ఒరిజినల్ కావాలంటూ ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డ్, ఓటర్ కార్డు, బ్యాంకు గుర్తింపు కార్డులు ఏవైనా ఒక్కటి ఉంటే చాలు అని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పడం సంతోషమే, కానీ ఏ కార్డు అయినా జిరాక్స్ చెల్లదు, అంటే జిరాక్స్ లో ఆధార్ నెంబరులో తేడాలు ఏమిటన్నారు. టికెట్ కొట్టే సమయంలో ఆధార్ నెంబర్ చెప్తే టికెట్ ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే. స్త్రీ శక్తి పథకం రాష్ట్రవ్యాప్తంగా ఒక వరం లాంటిదని దానికి ఆంక్షలు పెట్టవద్దన్నారు. ఈకార్యక్రమంలోసిపిఐమండల కార్యదర్శి కోడూరు కేశవ, చంద్ర, కాశీం, రామయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

## 24 నుంచి టిటిసి థియరీ ఎగ్జామ్స్

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: టిటిసి థియరీ ఎగ్జామ్స్ 2025 ఈ నెల 24 న ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు, మధ్యాహ్నం 02.00 గంటల నుండి 03.00 గంటల వరకు, మధ్యాహ్నం 03.30 నుండి 4.30 గంటల వరకు మూడు సెషన్లలో థియరీ ఎగ్జామి నేషన్స్ జరుగును తెలుపబడింది కావున విద్యార్థులందరూ వారి హాల్ టిక్కెట్స్ ను www.bi e.ap.gov.in నుండి డౌన్లోడ్ చేసు కోనవచ్చు విద్యార్థులు హాల్ టిక్కెట్స్‌తో పాటు ప్రభుత్వంచే జారీ చేయబడిన ఏదైనా ఒక గుర్తింపు కార్డు లేదా ఒరిజినల్ ఐడెంటిటి కార్డును కూడా వెంట తెచ్చుకవాలని ఏపి సహాయ కమిషనర్, పరీక్షల విభాగం, కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ చేశారు ఈ విషయాన్ని అన్ని విద్యా సంస్థలకు టెక్నికల్ టీచర్ సర్టిఫికేట్ పరీక్షల వారికి తెలిపారు.

## రాష్ట్ర మహాసభలను.జయప్రదం చేయండి : సిపిఐ




కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు. గుడిమే. సునీల్ కుమార్ గోడపత్రాల ఆవిష్కరించారు. ప్రజలు కార్మికులు కర్షకులు పార్టీ సభ్యులు బహిరంగ సభకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఈనెల 23 నుండి 25వ తారీకు వరకు ఒంగోలు నగరంలో జరుగుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై పూరించే విధంగా ఈ మహాసభలో చర్చలు జరిపి. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం. ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఏజెండగా నిరుద్యోగులకు ఉపాధి కావాలని. పేదవాడికి ఇంటికి జాగా ఈవాలని. ఎరువులు పురుగుల మందు రేట్లు నియంత్రించాలని తదితర డిమాండ్లను నెరవేర్చాలని మహాసభలను నర్వహిస్తున్నారన్నారు. పారిశ్రామిక అభివృద్ధి విద్యార్థి యువజన. మహిళ. దళిత. మైనార్టీల సమస్యలపై ఉద్యోగ ఉపాధ్యాయ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించుకొని పార్టీ సమస్త గత నిర్మాణాన్ని ప్రతిష్ట సమరశీల పోరాటాలకు సమయత్వం చేసేందుకు సభలు వేదికగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వై.సామెల్. జి తరుణ్. జి రమేష్. జి పుల్లయ్య. ఓ. దావీదు. వై రాంబాబు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులు పెన్షన్ అప్పీల్ కొరకు ఎంపిడిఓ కార్యాలయం అర్జీ ఇవ్వాలి

### ఎంపిడిఓ గంగాదేవి

**చెన్నూరు, మేజర్‌న్యూస్:** పెన్షన్ పొందుతున్న అర్హులైన దివ్యాంగులు అనర్హులుగా నోటీసు అందుకున్న వారు పెన్షన్ అప్పీల్ ప్రక్రియకు కొరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సంప్రదించి అర్జీని సమర్పించవచ్చునని ఎంపిడిఓ గంగాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సంచాలకులు, సెకండరీ హెల్త్ కార్యాలయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాలు మేరకు చెన్నూరు మండలంలో దివ్యాంగుల పెన్షన్ అప్పీల్ ప్రక్రియకు అనర్హులుగా నోటీసు అందుకున్న వారు తాము దివ్యాంగుల పెన్షన్‌కు అర్హులమని భావించినచో మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించి తమ అర్జీని సమర్పించ వచ్చునని తెలిపారు.దివ్యాంగులు ఇచ్చిన అర్జీని పెన్షన్ పోర్టల్లో అప్లోడ్ చేసి తదుపరి కార్యాచరణ జరుపి షెడ్యూల్ ప్రకారం సదరు పింఛనుదారు ఆసుపత్రికి హాజరు కావాలని కోరుతూ మరో నోటీసు జారిచేయబడుతుందని తెలిపారు. ఎప్పుడు ఎక్కడ హాజరుకావాలనే వివరాలు నోటీసు ద్వారా వారికీ తెలియచేస్తారని ప్రకటనలో తెలిపారు.మరిన్ని వివరాలు కొరకు సమీప గ్రామ సచివాలయం అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించాలి - సర్పంచ్ కొనిరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు కొనిదెల పవన్ కళ్యాణ్ కార్యాలక ప్రత్యేక ఓఎస్డి అలాగే అదనపు రాష్ట్ర సెక్రెటరీ కె వెంకటకృష్ణను మంగళవారం సాయంత్రం ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొనిరెడ్డి శివచంద్ర రెడ్డి అమరావతి లోని ఓఎస్డి ఛాంబర్ నందు ప్రత్యేకంగా కలిసి పంచాయతీ సర్పంచులు రాష్ట్ర వ్యాప్తంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలకు రిజిస్ట్రేషన్ శాఖ నుంచి రావాల్సిన సర్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని, కడప జిల్లాలో "కూడా" నుంచి గడచిన 22 నెలలుగా కొత్తపల్లి గ్రామ పంచాయతీకి జిల్లా పంచాయతీలకు రావలసిన నిధులు త్వరితగతిన విడుదల చేయాలని కోరారు. అలాగే 15 ఫైనాన్స్ కమిషన్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో పంచాయతీలకు రావలసిన నిధులు త్వరితగతిన విడుదల చేస్తామని, ఉపముఖ్యమంత్రి తో చర్చించి నిధులు విడుదలకు కృషి చేస్తామని అన్నారు. పంచాయతీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం విడుదల చేసే నిధులు కీలకంగా మారతాయని త్వరలో నిధులు విడుదల చేయాలని సర్పంచ్ కొనిరెడ్డి కోరారు. సానుకూలంగా స్పందించిన ఓఎస్డి వెంకటకృష్ణకు సర్పంచ్ కొనిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## నోట్ బుక్కులు పెన్నులు పంపిణీ



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని సింగరాయ పల్లె ఎంపీపీ పాఠశాలలో హెడ్మాస్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో సింగరాయ పల్లె గ్రామానికి చెందిన క్రీ.శే.. బుడత తిమ్మయ్య కుమారుడు మదన్ మోహన్ స్వర్గీయ శ్రీమతి బుడత సుభాషిణి గారి జ్ఞాపకార్థం సింగరాయ పల్లె లో ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు అవసరమైన పలకాలు, నోట్ బుక్కులు, పెన్నులు ఇతర వస్తువులు బుడత మదన్ మోహన్ తెలుగు గంగా ప్రాజెక్టు ఎంప్లాయ్ అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.ప్రభాకర్ పాఠశాల ఉపాధ్యాయిని శారద, విద్యార్థి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పంట పొలాలకు నీళ్లు ఇప్పించాలని ఎమ్మార్వోకు ఫిర్యాదు



**చాపాడు మేజర్‌న్యూస్ :** పంట పొలాలకు నీళ్లు ఇవ్వాలని సోమాపురం గ్రామ ప్రజలు మంగళవారం చాపాడు డిప్యూటీ తహసిల్దార్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందించారు. చాపాడు మండలం సోమాపురం గ్రామంలోని పొలం సర్వే నెంబర్ లో 16/14లో 2ఎకరముల 5సెంట్లు, 28/4బి2లో 22సెంట్లు, 90-ఏపి 2లో 3ఎకరములు, 22/2లో 1ఎకరము 50సెంట్లు పొలం అంకిరెడ్డిపల్లి పెద్దకొండారెడ్డి కుమారులైన అంకిరెడ్డిపల్లి రామచంద్రారెడ్డి, ఏ.లక్ష్మీ నారాయణ రెడ్డి, ఏ.సుధాకర్ రెడ్డి, ఏ.శ్రావణ్ కుమార్ రెడ్డి, ఏ. చిన్నకొండారెడ్డి, ఏ.భాస్కర్ రెడ్డి, ఏ.సాలమ్మాలకు కలిపి సుమారు 7ఎకరములు పొలం ఉన్నదని అందులోని మధ్యలో ఉన్న సర్వే నెంబర్ 28/4బి2 లోని 22 సెంట్ల భూమిలో 18సెంట్స్ పొలం గ్రీన్ ఫిల్డ్ హైవేకు పోవడం జరిగిందని మిగులిన పంట భూమికి గ్రీన్ ఫిల్డ్ హైవే వాళ్ళు నీటి సౌకర్యం కల్పించలేదని, నీటి సౌకర్యం కల్పించే విధంగా చూడాలని అనేక సార్లు చాపాడు ఎమ్మార్వో గారిని కలిసి వినతిపత్రం అందించిన పొలం దగ్గరికి వచ్చి చూస్తానని పొలం దగ్గరికు రాకుండా కాలయాపన చేస్తుందని రైతులు వాపోయారు. జిల్లా కలెక్టర్ ద్వారా నన్న న్యాయం జరిగి మాపంట పొలాలకు నీళ్లు అందే విధంగా చూస్తారని సోమవారం స్పందన ద్వారా జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయడం జరిగిందన్నారు.కావున స్పందన ద్వారావచ్చిన పిర్యాదు కైనా ఎమ్మార్వో మాపోలం దగ్గరకు వచ్చి చూసి మా పొలానికి నీళ్లు అందేవిధంగా న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# చింతకొమ్మదిన్నె సీఐ శంకర్ నాయక్ బదిలీ

**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** కర్నూల్ రేంజ్ పరిధిలోని పోలీసు అధికారుల బదిలీల్లో భాగంగా, చింతకొమ్మదిన్నె అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శంకర్ నాయక్ ను ఎస్.బి (స్పెషల్ బ్రాంచ్) కి బదిలీ చేస్తూ కర్నూల్ రేంజ్ ఐ.జి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.శంకర్ నాయక్ 2024 ఫిబ్రవరి నుండి చింతకొమ్మదిన్నె మండలం పోలీసు స్టేషన్ లో సీఐగా సేవలు అందిస్తూ, స్థానికంగా శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. ఆయన విధేయత, పనితీరు ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. శంకర్ నాయక్ స్థానంలో ప్రస్తుతం బద్వేల్ సీఐగా పనిచేస్తున్న నాగభూషణం నియమించబడ్డారు. త్వరలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.ఈ మార్పులతో చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్లో నూతన దిశగా కార్యకలాపాలు కొనసాగే అవకాశం ఉంది.

# వరి సాగులో నారుమడి యాజమాన్యం కీలకం

## వ్యవసాయ అధికారి కె. శ్రీదేవి



**చెన్నూరు మేజర్‌న్యూస్:** వరి సాగులో నారుమడి యాజమాన్యం కీలకమైనదని వ్యవసాయ అధికారి కె.శ్రీదేవి అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నమ్మాచుపల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడుతూ నారు బాగుంటేనే పంట బాగుంటుందని విత్తనాల ఎంపిక నుంచి నారుమడి దశ వరకు జాగ్రత్తలు తీసుకుంటే ఆపైన తెగుళ్ల బెడద,ఇతర సమస్యలు దరిచేరవని నారుమడి యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. నారు ప్రధాన పొలంలో నాటేముందు జింకు సల్ఫేట్ వేయాలని అలాగే సూటి ఎరువులైన సింగిల్ సూపర్ ఫాస్పేట్,పొటాష్ దుక్కిలో వేసుకోవాలన్నారు. వరిలో పై పాటుగా ఫాస్పటి ఎరువులు వాడొద్దని సూచించారు.ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు కే రెడ్డి నాగేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

# పెన్షన్ రద్దు /మార్పు అప్పీల్ చేసుకోవచ్చు : ఎంపీడీవో

**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** గతంలో ఉన్న వికలాంగుల పెన్షన్ రీ అస్సెస్మెంట్ ద్వారా పెన్షన్ రద్దు లేదా పెన్షన్ రకం మార్పుతో నోటీసు పొందిన వారు ఏదైనా అప్పీల్ చేసుకోవాలి అనుకుంటే ఎంపీడీఓ కార్యాలయంలో దిగువ డాక్యుమెంట్స్ అందించి అప్పీల్ చేసుకోవచ్చని ఎంపీడీవో పేర్కొన్నారు. అపీలు చేసుకోనే వారు అప్పీల్ కోరుతూ అర్జీ(ఎంపీడీఓ గారికి రాయాలి) ఆ లేఖతో పాటు ఆధార్ కార్డు నకలు, .పెన్షన్ రద్దు /పెన్షన్ మార్పు నోటీసు, సదరం సర్టిఫికేటు (పాతది), సదరం సర్టిఫికేట్ (కొత్తది) అలాగే పెన్షన్ దారునికి సంబంధించిన ఏవైనా హాస్పిటల్ చికిత్స పొందిన/పొందుతున్న డాక్యుమెంట్స్ ఏవైనా ఉంటే వాటిని సమర్పించాలని అప్పీల్ చేసుకున్న వారికి ఎంపీడీఓ గారి లాగిన్ నుండి మరొకసారి రీ అస్సెస్మెంట్ కు నోటీసు జారీ చేస్తారు.పింఛను దారులు మరొకసారి రీ అస్సెస్మెంట్ కొరకు హాజరు కావాల్సి ఉంటుంది.అప్పీల్ కొరకు జిల్లా ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేదు.ఎంపీడీఓ ద్వారా రీ అస్సెస్మెంట్‌కు వెళ్ళమని నోటీసు ఇచ్చిన తర్వాత నిర్దేశించిన హాస్పిటల్‌కు మాత్రమే వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు.

# పంట నష్టం చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని చెన్నుపల్లె గ్రామపంచాయతీ లోని చెన్నుపల్లి గ్రామానికి చెందిన. అంకయ్య మరి గ్రామస్తులు సోర్ద పంట సాగు చేసుకుంటున్నాము మా సోర్ద పంటలో నుంచి మా గ్రామానికి చెందిన ఎక్కలూరు శ్రీనివాసులు అనే వ్యక్తి మా సోర్ద పంట లో నుంచి ట్రాక్టర్‌తో తొక్కించుకుంటూ పోయినాడు అని చెన్నుపల్లె గ్రామానికి చెందిన అంకయ్య మరియు గ్రామస్తుల మా సోర్ద పంటను నష్టం చేయడం జరిగింది అని అంకయ్య మరియు గ్రామస్తులు ఫిర్యాదు మేరకు ఎక్కలూరు శ్రీనివాసులు పై కేసు నమోదు చేశామని కలసపాడు ఎస్ఐ తిమోతి తెలిపారు.

# పిచ్చికుక్క దాడిలో ముగ్గురికిగాయాలు



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని మీరాపురంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసింది పిచ్చికుక్క ఆ గ్రామంలో తిరుగుతూ కనిపించిన వారిపై దాడి చేసింది ఈ దాడిలో ముగ్గురికి గాయాలు. మంగళవారం ఉదయం మీరాపురం గ్రామంలో పిచ్చికుక్క దాడిలో ఆ గ్రామానికి సుబ్బమ్మ అరుణ సుబ్బరాయుడుకు గాయాలు అయ్యాయి ఈ దాడిలో అరుణ అనే మహిళకు కాళ్లకు చేతులకు గాయాలవడంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు ప్రస్తుతము ఆ పిచ్చికుక్క పారిపోయిందని చుట్టుపక్కలే ఉండవచ్చునని గ్రామంలో మరలా వచ్చి దాడి చేస్తుందోనని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

# విద్యుత్ పాత బకాయిలు చెల్లించండి

## విద్యుత్ ఏఈ రాజ్ కుమార్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** బుధవారం దువ్వూరు మండలములోని ఉదయం 8:00 ఏకోపల్లె, ఉదయం 10:00 ఎంకుపల్లె, ఉదయం 11:00 మాచనపల్లె గ్రామాలలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో విద్యుత్ డిపార్ట్మెంట్ సిబ్బంది బకాయిల వసూలుకు హాజరు అవుతున్నారు విద్యుత్ శాఖ మండల ఏఈ రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఈ రాజ్ కుమార్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారము చెల్లించవలసిన విద్యుత్ ఛార్జీలు గత కొన్ని సంవత్సరాలుగా చెల్లించనందున లక్షలాది రూపాయలు ఈ కాలనీలో బకాయిలు ఉన్నాయి. కనుక దువ్వూరు మండలంలోని , ఏకోపల్లి, ఎంకుపల్లి, మరియు మాచనపల్లి, గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ పెట్టడం జరిగినది. పాత బకాయిల చెల్లింపుకు కాలనీ ప్రజలు, గ్రామ నాయకులు, సర్పంచ్ తదితరులు సహకరించాలని ఏఈ తెలిపారు.

# అధిక వర్షాలకు దెబ్బతిన్న మినుము పంట

## పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు దెబ్బతిన్న మినుము వరి పంటలను జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలైన ఏరువాక కేంద్రం నుండి డాక్టర్ అంకయ్య, ప్రిన్సిపల్ సైంటిస్ట్, వ్యవసాయ పరిశోధన స్థానం ఊటుకూరు, నుండి డాక్టర్ సునీల్ కుమార్, ప్రధాన శాస్త్రవేత్త, డాక్టర్ మాధురి సీనియర్ సైంటిస్ట్ వ్యవసాయ శాఖ సిబ్బందితో మంగళవారం క్షేత్రస్థాయిలో పొలాలను పరిశీలించారు ఈ సందర్భంగా మంగళవారం స్థానిక వీడియో కార్యాలయంలో ఏడిఏ నరసింహారెడ్డి అధ్యక్షతన వారు విలే కరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కమలా పురం మండల పరిధిలోని దాదిరెడ్డిపల్లి గ్రామంలో 100 ఎకరాల వరకు మినుము సాగు చేశారని. ఈ మధ్య పడిన వర్షాల కారణంగా మినుము పంట కు బూడిద తెగులు ఎక్కువగా ఆశించడం గుర్తించామని తెలిపారు. అదేవిధంగా పలు గ్రామాలలో, మినుము, వరి పంటలను పరిశీలించడం జరిగిందనారు బూడిద తెగులు కాయలు ఆకుల మీద గమనించినప్పుడు సాఫ్ రెండు గ్రాములు ఒక లీటర్ చొప్పున లేదా హెక్సా కెనజల్ రెండు ఎంఎల్ ఒక లీటర్ చొప్పున పిచికారి చేసుకోవాలని శాస్త్రవేత్తలు తెలిపారు. వరిలో బ్యాక్టీరియా ఆకుమాడు తెగులును గమనించడం జరిగిందని. వరి పంటలు పొటాషియం ఎరువును ఎకరాకు 25 నుంచి 30 కిలోలు వేసుకోవాలని జల్లులు పడుతున్నప్పుడు మోడంగా ఉన్నప్పుడు నత్రజని ఎరువులను వాడరాదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరస్వతి గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రశాంతి బాబు మరియు రైతులు పాల్గొన్నారు.

# కడప జిల్లా వ్యాప్తంగా కోర్టులలో ఖాళీగా ఉన్న పోస్టులకు రాత పరీక్షలు

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం కడప జిల్లా వ్యాప్తంగా కోర్టులలో వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు రాత పరీక్షలు ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు నిర్వహిస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు కడప శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల, కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాల, కేఎల్ఎం ఇంజనీరింగ్ కళాశాల, కేఓఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల నందు నిర్వహించబడతాయన్నారు, రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల, భాస్కర్ ఇంజనీరింగ్ కళాశాల నందు జరుపబడును అన్నారు, ప్రొద్దుటూరు లో శ్రీ రాజేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల నందు జరుపబడనని తెలియజేశారు, ఈ పరీక్షలు ప్రతిరోజు మూడు షిఫ్ట్ లలో నిర్వహించేందుకు ఏర్పాటుచేసి మొదటి షిఫ్ట్ ఉదయం 7:30 నుండి 11 గంటల వరకు, రెండవ షిఫ్ట్ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2:30 వరకు, మూడవ షిఫ్ట్ మధ్యాహ్నం 2:30 నుండి 6:00 వరకు నిర్వహించబడును. హైకోర్టు ఆధ్వర్యంలో నిర్వహించే పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు, ప్రలోభాలు గాని లేకుండా అత్యంత కట్టుదిట్టంగా జరుగుతాయన్నారు.అర్హత ప్రకారము ఎంపిక జరుగుతుందని డ్రైవర్, టైపిస్ట్, కాపిస్ట్ పోస్టులకు స్కిల్ టెస్ట్ నిర్వహించబడుతుంది. అదేవిధంగా పరీక్షకు హాజరయ్యేవారు హాల్ టికెట్ మరియు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డును తీసుకొని రావాలన్నారు, ఎగ్జామ్ ప్రారంభానికి 15 నిమిషాలు ముందే హాజరు కావాలి తర్వాత ఎవరిని కూడా నిర్ణయిత సమయం దాటిన తర్వాత లోనికి అనుమతించబడదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.యామిని తెలిపారు.



## 21న వేంపల్లెకు గుండె వైద్యులు రాక

### అందుబాటులోకి ఇసిజీ, 2డి ఇకో సేవలు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఈనెల 21న గుండె సంబంధిత వైద్యుడు డా.ఎన్ శ్రావణ్ కుమార్ రెడ్డి వేంపల్లెకు రానున్నట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది వెల్లడించారు. కడప నగరంలోని వేదాంత హాస్పిటల్ కి చెందిన ప్రముఖ వైద్య నిపుణుడు గుండె సంబంధిత వ్యాధులపై వైద్య సేవలు అందించనున్నారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఇసిజీ, 2డి ఇకో తదితర సేవలు ఉన్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరింత సమాచారం కోసం బాషా హాస్పిటల్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

## రాత్రికి రాత్రి కొలువుతీరిన అభయాంజనేయ స్వామి

### పూజలు నిర్వహిస్తున్న భక్తులు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల టు కదిరి మార్గాన కంపోస్ట్ డంప్ యాడ్ దగ్గర ఒక చర్చి పక్కనే రాత్రికి రాత్రి అభయాంజనేయ స్వామి కొలువయ్యారని, ఉదయాన్నే పలువురు ఆ నోట ఈ నోట భక్తులకు తెలియగా అక్కడికి వెళ్లి భక్తులు ఆంజనేయ స్వామికి కొబ్బరికాయలు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వివరాలకు వెళితే స్థానికుల సమాచారం మేరకు ఆ అభయ ఆంజనేయ స్వామి ఇక్కడ కొలువయ్యాడని చుట్టుపక్కల గ్రామాలకు తెలియడంతో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ పూజా కార్యక్రమాలు చేశారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ శ్రావణమాసంలో మంగళవారం ఆంజనేయస్వామి ఈ విధంగా కొలువై దర్శనం ఇవ్వడం శుభ పరిణామమని భక్తుల సహాయ సహకారాలతో శ్రావణమాసానికి పురస్కరించుకొని శనివారం అన్నదాన ప్రసాద కార్యక్రమాలను చేపడతామని చుట్టుపక్కల గ్రామాల భక్తులు అన్నారు అంతేకాకుండా అక్కడ ఆలయం నిర్మిస్తే బాగుంటుందని పలువురు ప్రజలు భక్తులు హిందూ సంఘాలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఏది ఏమైనప్పటికీ ఆంజనేయ స్వామి ఇక్కడ ఉన్నట్టుండి కొలువు తీరడం పులివెందుల చుట్టుపక్కల గ్రామాలకు మంచి జరుగుతుందని చుట్టుపక్క గ్రామాల ప్రజలు భక్తులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## స్వామిత్వ సర్వేని పకడ్బందీగా చేయాలి

### డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** స్వామిత్వ సర్వేలో బాగంగా చేపట్టిన ఇళ్ల సర్వేని పకడ్బందీగా చేయాలని డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు సచివాలయ సిబ్బందిని అదేశించారు.మండల పరిధిలోని గుర్రంపాడు పంచాయతీలోని నజీర్ బేగ్ పల్లి జరుగుతున్న స్వామిత్వ సర్వేను ఆయన మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన సర్వే తీరును సిబ్బందిని అడిగి తెలుసుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.మ్యాప్‌ల ఆధారంగా కచ్చితమైన సర్వే చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలన్నారు.ఈ సర్వేలో పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బద్వేలును కడప జిల్లాలోనే కొనసాగించాలి

### లేదంటే ఉద్యమం తప్పదు - ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** జిల్లా మార్పు వార్తలతో తీవ్ర ఆందోళనకు గురవుతున్న బద్వేలు నియోజకవర్గ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కడప జిల్లాలోనే కొనసాగించాలని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రమణారెడ్డి కలసపాడులో మాట్లాడుతూ సుమారు 75 సంవత్సరాలుగా బద్వేలు నియోజకవర్గ ప్రజలు కడప జిల్లాతో విడదీయరాని అనుబంధం కలిగి ఉన్నారన్నారు.కానీ వివిధ సామాజిక మాధ్యమాలలోనూ, వార్తాపత్రికలలోనూ ఈమధ్య బద్వేలు నియోజకవర్గాన్ని ప్రస్తుత కడప జిల్లా నుండి విడదీసి రాజంపేట కేంద్రంగా ఏర్పడనున్న అన్నమయ్య జిల్లాలో కలుపుతున్నట్లు వార్తలు వస్తుండటంతో నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు.గత నెల రోజులుగా వివిధ సామాజిక మాధ్యమాలలో వస్తున్న వార్తలను ఎవరూ ఖండించకపోవడంతో మరింత గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయన్నారు.జిల్లా మార్పు ప్రతిపాదనలు లేనప్పుడు నియోజకవర్గ ప్రజల ఆందోళనకు ముగింపు పలకవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకవేళ నియోజకవర్గ మార్పు ఆలోచన ఏదైనా ఉన్నట్లయితే వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. జిల్లాల పునర్విభజనతో పరిపాలన ప్రజలకు మరింత చేరువయ్యేలా ఉండాలే తప్ప దూరం చేసేలా ఉండకూడదన్నారు. ప్రస్తుతం కడప జిల్లా కేంద్రానికి సుమారు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల మండలాల ప్రజానీకం ఇప్పుడే ఇబ్బందులు పడుతుంటే ఇక నూటాయాభై కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్నమయ్య జిల్లా కేంద్రం రాజంపేటకు వెళ్లాలంటే ఎంత వ్యయ ప్రయాసలకు లోనవుతారు ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏదేమైనా ప్రజల అభిమతానికి అనుగుణంగా బద్వేలు నియోజకవర్గాన్ని కడప జిల్లాలోనే కొనసాగించాలనీ,ఒకవేళ నియోజకవర్గ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా జిల్లా మార్పు చేస్తే మాత్రం ప్రస్తుత ఆందోళనకర పరిస్థితులు భారీ ఉద్యమాలకు దారితీయక తప్పదు అన్నారు.

## కిసాన్ సభ కార్డు వల్ల రైతులకు ఉపయోగాలు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** కిసాన్ సభ కార్డు వల్ల రైతులకు ఉపయోగాలు వ్యవసాయ లావాదేవీల కొరకు ఇది ఒక గొప్ప వేదికగా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కిసాన్ సభ కార్డు కోఆర్డినేటర్ ఆదినారాయణ తెలిపారు, రైతులకు గల ఉపయోగాలు రైతు తాను పండించిన పంటను మార్కెట్ వెళ్లకుండా ఇంటి దగ్గర నుండి అమ్ముకోవచ్చు. రైతు తాను పండించిన పంటను ఆన్లైన్లో పెట్టుకొని అమ్ముకోవచ్చు. రైతులకు ఈ కార్డు వల్ల రవాణా సేవలో తక్కువ ధరకు పొందవచ్చు. ఈ కార్డు వల్ల మధ్య వ్యక్తులు దళాలు లేకుండా మండి డీలర్ తో నేరుగా సంప్రదించవచ్చు. కిసాన్ సభ కార్డు వల్ల రైతు పండించిన పంటకు ధర కేటాయించి ఆన్లైన్లో పెట్టుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న మార్కెట్ రేట్లు కాకుండా ఇతర రాష్ట్రంలో ఉన్న రేట్లు తెలుసుకోవచ్చు. రాబోయే రోజుల్లో కిషన్ సభ కార్డు ద్వారా రైతులకు సబ్సిడీ పొందే అవకాశం ఉంటుంది.ఉదాహరణ:- విత్తనాలు ఎరువులు వ్యవసాయ పనిముట్లపై ఈ కార్డు వల్ల రైతులు మండి డీలర్లు ట్రాన్స్పోర్ట్ లో ట్రక్కులు అందరూ ఒకే ట్రాక్ పై ఉండటం జరుగుతుంది. రైతులు మార్కెట్ వల్ల ఇబ్బంది పడకుండా ఈ కార్డు వల్ల అన్ని సౌకర్యాలు పొందవచ్చు. వ్యవసాయాన్ని సులభతరం మరియు లాభాదాయకంగా మార్చింది కిసాన్ సభ కార్డుతో కొత్త పద్ధతులు మెరుగైన వ్యవసాయం మరియు సరైన సమాచారం తెలుసుకోవచ్చు. కిసాన్ కార్డు కొరకు బ్రహ్మంగారిమఠం మండల కోఆర్డినేటర్ ఆదినారాయణను సంప్రదించగలరు. సెల్ నెంబర్:9676610535.

## మాలెపాడు లో ఘనంగా శ్రీ కృష్ణుడు ఊరేగింపు




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండల పరిధిలోని మాలెపాడు గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ భగవానుడు ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ప్రొద్దుటూరు , మాలెపాడు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని గ్రామం లో ఎంపీపీఎస్ స్కూలు దగ్గర శ్రీ కృష్ణుడిని కొలువు తీర్చి జ్ఞాన రీత్యా నిత్య పూజలు చేశారు నాలుగు రోజుల తర్వాత మంగళవారం ఉదయం పూజా కార్యక్రమాల తర్వాత మధ్యాహ్నం నుండి సాయంత్రం గంటల వరకు ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం కృష్ణ ప్రతిమ కొలువు ప్రాంతం పుర వీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగింపు జరిగింది.. గ్రామస్తులు కాయ కర్పూరం సమర్పించారు. గ్రామస్థులు అధిక సంఖ్య లో విచ్చేసి దైవ దర్శనం చేసుకునీ ఊరేగింపు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ప్రొద్దుటూరు కమిటీ అధ్యక్షుడు సభ్యులు ప్రసాద్ ,సుధీర్ కుమార్ రెడ్డి, అమరావతి, సుప్రజ, సుజిశ్వని, తేజా రెడ్డి, , సురేంద్ర కుమార్ రెడ్డి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

# సమస్యలపై సత్వరమే చర్యలు తీసుకోండి

### జడ్పీటీసీ, ఎంపిపి ఆదేశం

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని సమస్యలపై ఆయా సంబంధిత శాఖల అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, ఎంపిపి గాయత్రి లు ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షకాల నైపథ్యంలో పారిశుధ్యం, వైద్య సదుపాయాలు, రోడ్డు మరమ్మతులు, తాగునీరు తదితర అంశాలపై చర్చించారు. అలాగే అర్హత కలిగినప్పటికీ తమ వికలాంగ పెన్షన్ ని తొలగించారని ఎంపిడిఓ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆమె ఆయా పరిధిల్లోని సచివాలయాల్లో ఫిర్యాదు అందజేయాలని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైన పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. పట్టణంలోనీ పలు వార్డుల్లో, ప్రధాన రహదారులైన పులివెందుల, కడప, గండి మార్గాల్లో రోడ్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, దీంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వీటిపై దృష్టి సారించాలని సంబంధిత ఆర్ అండ్ బి ఏఇ




మనోహర్ రెడ్డి దృష్టికి ప్రజా ప్రతినిధులు తీసుకెళ్లారు. ఆయన స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఆయా శాఖలకు చెందిన అధికారులు తమ నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుళాయమ్మ, తహసీల్దార్ హరినాధ్ రెడ్డి, ఎస్సై తిరుపాల్ నాయక్, ఎంఇఓ వెంకట్రామిరెడ్డి తదితర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పంట నమోదు తప్పనిసరి

## మండల వ్యవసాయ అధికారి వి.చెన్నా రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలంలోని పెద్ద రంగాపురం గ్రామములో మండలవ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ లో ముఖ్యమైన పంట నమోదు కార్యక్రమాన్ని రైతులందరు రైతు సేవ సిబ్బంది ని సంప్రదించి తమవంతు బాధ్యత గా చేపించు కోవాలని తెలిపారు.ఖరీఫ్ లో సాగు చేసిన ప్రతి పంట పంట నమోదు చేయాలని తెలిపారు.పంట నమోదు చేపించుకొన్న రైతులకు మాత్రమే వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాలు వర్తిస్తాయని తెలిపారు.రైతులు డ్రోన్ టెక్నాలజీ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలకు పురుగుమందులు పిచికారి చేసుకున్నట్లయితే ఖర్చులు ఆదా అవుతుంది అదేవిధంగా పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని తెలిపారు.క్రాప్ ఇన్సూరెన్సు గడువు ఈ నెల 30 వరకు పొడిగించారు కనుక రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పత్తి పంటకు నీమాస్త్రం చిన్న పురుగు లు గుడ్డు నివారణ కొరకు రెండు వందల లీటర్ల డ్రమ్మును తీసుకుని వాటిలో 10 కేజీల మెత్తగా నూరి న వేపాకును, 10 లీటర్ల మూత్రాన్ని రెండు కిలోల పేడను మిగిలినది నీటిని నింపి నీమాస్త్రాన్ని తయారు చేయడం జరిగింది . ఈ తయారుచేసిన 48 గంటల తర్వాత నీమాస్త్రాన్ని పొలానికి ఏ పంటకైనా యధావిధిగా పిచ్చిగారి చేసుకోవచ్చు వాటి వల్ల రసం పీల్చే పురుగులు గుడ్లు నివారణ చేయవచ్చు అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సి డి ఐ సుభాని బీ,ఐ సి ఆర్ పి ఎస్ లక్ష్మీదేవి, జయలత,ముని లక్ష్మి పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

## అనాథ వృద్ధులకు అన్నదానం ఏర్పాటు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక ఫోటో అండ్ విడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అలాగే రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాథ వృద్ధాశ్రమం వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చగలిగేది, ఎన్నో భావాలను ఒక చిత్రం ద్వారా తెలిపే గొప్పతనం ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందని అసోసియేషన్ సభ్యులు అన్నారు. చిత్ర రూపాన్ని ఫోటోగ్రఫీగా మార్చి ఫోటోగ్రాఫర్ లు సమాజానికి చైతన్యం తెస్తున్నారన్నారు.

# ఆర్థిక సంఘం నిధులు బదిలీ చేయాలి

## రసాయన ఎరువుల ధరలు తగ్గించాలి

## కాంగ్రెస్ నేత డా.ఎన్ తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామ పంచాయతీ లకు విడుదల చేయాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. మొత్తం రూ.2109 కోట్ల నిధులు కేంద్రం, రాష్ట్రానికి విడుదల చేసిందన్నారు. ఆ నిధులు 10 రోజులోపే రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ లకు బదిలీ చేయాలని, 10 నెలలు గడుస్తున్నా ఇంతవరకు బదిలీ చేయ లేదన్నారు. ఆ నిధులు ఇతరత్రా కార్యక్రమాలకు మళ్లించినట్లు తులసిరెడ్డి ఆరోపించారు. దీంతో పంచాయతీ లకు నిధులు లేక పారిశుధ్య, వాటర్ స్కీమ్ సిబ్బందికి జీతాలు ఇచ్చేందుకు ఇబ్బంది తల్లెత్తిందన్నారు. పారి శుధ్యం పడకేసిందని మండిపడ్డారు. గతంలో వైకాపా ప్రభుత్వం ఇదేపని చేస్తే కూటమి పార్టీలు విమర్శించినట్లు గుర్తు చేశారు. అలాగే వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు తీవ్ర అవస్థ పడుతున్నారని, కేంద్ర ప్రభుత్వం రసాయన ఎరువుల ధరలను పెంచిందన్నారు. వెంటనే ఎరువుల ధరలు తగ్గిం చాలని, యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బద్వేల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన లింగప్ప




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ అర్బన్ సీఐగా లింగప్ప మంగళవారం అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఉదయం పదవి బాధ్యతలు చేపట్టారు బదిలీల్లో భాగంగా జమ్మలమడుగు సిఐగా విధులు నిర్వహిస్తున్న లింగప్పను బద్వేల్ అర్బన్ సీఐగా నియమించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిఐ రాజగోపాల్ యాదవ్ను ప్రొద్దుటూరు బదిలీ చేయడంతో ఆయన రిలీవ్ కావడంతో మంగళవారం అర్బన్ సీఐ లింగప్ప పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బద్వేల్ అర్బన్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అవాంఛనీయ సంఘటనలు పాల్పడితే వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటాను అన్నారు అదేవిధంగా ఎక్కడైనా అనుమానస్పద వ్యక్తులు సంచరించినట్లు గుర్తిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని. పట్టణంలో గంజాయి పేకాట మట్కా గ్యాంబ్లింగ్ ఎవరైనా చట్ట వ్యతిరేకమైన పనులు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలపాలని తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం అర్బన్ ఎస్ఐలు సత్యనారాయణ జయరామిరెడ్డి ట్రైనింగ్ ఎస్సై తదితర పోలీస్ సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు.

# అర్హత కలిగిన వికలాంగుల పెన్షన్లను తొలగించడం దారుణం

## మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్లను తొలగించడం దారుణమని మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్ష మందికి పైగా వికలాంగుల పెన్షన్లను ప్రభుత్వం తొలగించిందని, మానసిక వికలాంగులు మరియు వికలాంగులు ( చెవిటి, మూగ, గ్రుడ్డి, అవిటి తదితర) పెన్షన్ల తోనే జీవనం గడుపుతున్నారని ఆయన తెలిపారు. వైయస్సార్ కడప జిల్లా వ్యాప్తంగా 7821 మందికి పెన్షన్లను తొలగించడంతో బాధితులు వాపోతున్నారని ఆయన తెలిపారు. వికలత్వము 40 శాతం పైగా సర్టిఫికెట్ లో అర్హత ఉన్న వారిని తొలగించడం అన్యాయమ న్నారు. గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అర్హత కలిగిన ప్రతి ఒక్క వికలాంగులకు పెన్షన్లు ఇచ్చారన్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 15 నెలలు కావస్తున్న ఇప్పటికీ కొత్త పెన్షన్లను ఇవ్వకుండా పాత పెన్షన్లను తొలగించడం చాలా బాధాకరమని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అర్హత కలిగిన వికలాంగులకు తిరిగి పెన్షన్లను మంజూరు చేయాలని, అలాగే కొత్త పెన్షన్లను కూడా మంజూరు చేయాలని ఆయన కోరారు.

# విధ్యార్థుల మనోభావాలు దెబ్బతీయద్దు

## రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** అక్షయపాత్ర వల్ల కొన్ని వర్గాల విధ్యార్థుల మనోభావాలు దెబ్బతింటాయని, ట్రిపుల్ ఐటీ మెస్ నిర్వహణ ఇవద్దని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ పరిపాలన అధికారి డా.రవికుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీల మెస్ నిర్వహణ బాధ్యత అక్షయపాత్ర సంస్థకు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. ఆ సంస్థ చికెన్, గుడ్డు, వంకాయ, ఉల్లిపాయలు, తెల్లగడ్డ తదితర వాటిని మెనూ నుంచి తీసేస్తుందన్నారు. వీటి వల్ల విధ్యార్థులకు సరైన పోషకాహారం అందకపోవచ్చని, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నాయన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో కొంతమేరకు మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇచ్చారని, దీంతో విధ్యార్థులకు సరైన పోషకాహారం అందలేదన్న ఆరోపణలు చాలా ఎక్కువగా ఉందన్నారు. సాధారణ మెస్ నిర్వాహకుల కంటే ఆ సంస్థకీ అధిక ధర చెల్లించాల్సిన అవసరం మరింత భారం అవుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న నిర్వాహకులకే బాధ్యతలు ఇచ్చి, మరింత నాణ్యత పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొండయ్య, గురుమోహన్, రాఘవ, బాషా, కిరణ్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు. అయినా అభివృద్ధిలో వెనుకంజ

## వై.వి.యు. అభివృద్ధికి 100 కోట్లు కేటాయించాలి - ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు డిమాండ్



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** సోమవారం నాడు వై వి యు. ఆర్ట్స్ భవనం వద్ద ఆర్,ఎస్,ఎఫ్ అధ్యక్షులు విద్యార్థులతో కలిసి కరపత్రాలు విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ,, వై వి యు స్థాపించబడి 20 సంవత్సరాలు కావస్తున్నా అభివృద్ధిలో వెనుకబడి ఉండటం గమనించదగ్గ విషయమని, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు, బోధనలు లాంటి విషయాల్లో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన వై.వి.యూ.. కు నిధుల కొరత కారణంగా ప్రముఖ యూనివర్సిటీల స్థాయిలో పోటీ పడలేక పోతుందని, 2006లో యూనివర్సిటీ ఏర్పాటు సమయంలో అప్పటి ప్రభుత్వం 100 కోట్ల రూపాయల బడ్జెట్ తో 700 ఎకరాల్లో ప్రణాళికలు ఏర్పాటు చేశారని అప్పట్లో సర్ సి.వి. రామన్ సైన్స్ భవనం,, పరీక్షల విభాగ భవనం, హాస్టల్ భవనాలు, గెస్ట్ హౌస్ 70 కోట్లతో పూర్తి కాగా, మిగిలిన 30 కోట్ల రూపాయల నిధులు అప్పటి అధికారుల నిర్లక్ష్యంతో వెనక్కి వెళ్ళాయని ఈ కారణంతో అర్ధాంతరంగా ప్రహరీ గోడ, మేనేజ్మెంట్ భవనాలు నిర్మాణ దశలో ఆగిపోయాయని 2006లో వై వి యు ఏర్పాటు ప్రణాళికలో భాగంగా ఉన్న వైస్ చాన్సలర్ భవనానికి రెండు కోట్ల 50 లక్షలు, రిజిస్ట్రార్ బంగ్లాకు కోటి 50 లక్షలు, టీచింగ్ ఫ్యాకల్టీ భవనాలకు ఐదు కోట్ల 50 లక్షలు,, నాన్ టీచింగ్ భవనాలకు నాలుగు కోట్ల 50 లక్షలు,, ఆడిటోరియం, స్కూల్,, హెల్త్ సెంటర్ వీటన్నింటికీ కేటాయించగా అప్పటి యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల నిర్మాణానికి నోచుకోలేక పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం పరిచారు. ప్రణాళికలో ఉన్న ఇవన్నీ ఏర్పాటై ఉంటే దేశంలోనే ప్రముఖ స్థాయిలో ఉండేదని, ఈ 20 సంవత్సరాలలో అనేక యూనివర్సిటీలకు నిధులు కేటాయించారని కానీ వై.వి.యూ పై సవతి ప్రేమ చూపించారని, ఇంకా వర్సిటీలలో ఉండవలసిన ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్, లా, బి.ఎడ్, లాంటి కోర్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.. వెనుకబడిన ప్రాంతమైన కడప జిల్లాలో వై.వి.యూ.. అభివృద్ధికి వెంటనే 100 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి కావలసిన పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేస్తూ, ఈ విషయంపై జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పోరాటాలకు సిద్ధం కావాలని ఆర్,ఎస్,ఎఫ్. పిలుపునిచ్చింది...ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎఫ్. యూనివర్సిటీ అధ్యక్షులు కే నరసింహ, సభ్యులు మోహన్, పవన్ కుమార్ రెడ్డి, విజయ్, రజిత, విజయలక్ష్మి, సమీరా, మమత, అనూష, చంద్రిక, నర్మద, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# జన సురక్ష బీమా పథకం ఎంతో ఉపయుక్తం

### ఏపీ గ్రామీణ బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీధర్




**లింగాల మేజర్‌న్యూస్ :** పులివెందుల ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన జన సురక్ష బీమా పథకం ఎంతో ఉపయుక్తమని ఆ బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీధర్ పేర్కొన్నారు. లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ స్థాయి నమోదు ప్రక్రియను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో జన సురక్షతోపాటు జీవనజ్యోతి యోజన పథకం కూడా ప్రవేశపెట్టారన్నారు. సురక్ష బీమా పథకం ద్వారా సుమారు 2 లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అలాగే జీవనజ్యోతి యోజన బీమా పథకం ద్వారా సుమారు 2 లక్షల రూపాయల వరకు సాధారణ భీమా వర్తిస్తుందన్నారు. జీవనజ్యోతి యోజన పథకానికి సంబంధించి 18 నుంచి 50 సంవత్సరాలు, అలాగే జన సురక్ష బీమా పథకానికి సంబంధించి 18 నుంచి 70 ఏళ్లలోపు వయస్సు కలవారు అర్హులు అన్నారు. ఎంతో ప్రాయోజితమున్న జన సురక్ష, జీవనజ్యోతి బీమా యోజన పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు కిషోర్ కుమార్ రెడ్డి, శశిధర్, లింగాల మండల సీసీ లింగారెడ్డి, ఆర్పీలు హేమలత, లక్ష్మీదేవి , పందిళ్ళపల్లి సూర్యనారాయణ రెడ్డి, పందిళ్ళపల్లి నారాయణరెడ్డి, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనధికార తవ్వకంతో సిటీ గ్యాస్ పైప్‌లైన్‌లు

### వేగంగా పునరుద్ధరించిన థింక్ గ్యాస్

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** గ్యాస్ లీకేజీలు , ప్రమాదాలను నివారించడానికి ఏ విధమైన రోడ్డు తవ్వకం పనులకు ముందు అయినా 'డయల్ బిఫోర్ యు డిగ్' - 1800 2022 999 కు కాల్ చేయాలని కాంట్రాక్టర్లను థింక్ గ్యాస్ ప్రతినిధులు కోరారు. అనధికార సివిల్ పనుల కారణంగా థింక్ గ్యాస్ (గతంలో ఏది అండ్ పి ప్రథమ్ సంస్థ) పైప్‌లైన్‌లు ప్రమాదవశాత్తు దెబ్బతిన్న కారణంగా కడపలో సిటీ గ్యాస్ సరఫరా ఈ నెలలో రెండు మార్లు స్వల్ప అంతరాయాలను ఎదుర్కొంది. థింక్ గ్యాస్‌లోని అత్యవసర ప్రతిస్పందన బృందం ప్రభావిత ప్రాంతాలను త్వరగా చేరుకుని మరమ్మత్తులు చేయటంతో పాటుగా తక్కువ సమయంలోనే గ్యాస్ సరఫరాను పునరుద్ధరించిందన్నారు. తద్వారా ప్రజల భద్రతను నిర్ధారిం చింది ,నివాసితులకు అసౌకర్యాన్ని తగ్గించింది. అదే సమయంలో బాధ్యులైన వ్యక్తులపై అధికారికంగా పోలీసులకు పిర్యాదు చేశామన్నారు. కాంట్రాక్టర్లు, సివిల్ వర్క్స్ ఏజెన్సీలను అధికారిక 'డయల్ బిఫోర్ యు డిగ్' నంబర్ 1800 2022 999 ద్వారా నగర మున్సిపల్ అధికారులకు లేదా సిజిడి కంపెనీకి తవ్వకాలను గురించి ముందుగానే తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. డ్రైనేజీ నిర్మాణం సమయంలో మారుతి నగర్‌లోని నాగార్జున స్కూల్ సమీపంలో 20 మి.మీ. తక్కువ పీడన పైప్‌లైన్ దెబ్బతింది. రెండవ పైప్‌లైన్ అంతరాయం ఇటీవల వైఎస్ఆర్ కాలనీలోని గంగమ్మ ఆలయం సమీపంలో



రోడ్డు తవ్వకం సమయంలో 32 మి.మీ. తక్కువ పీడన సహజ వాయువు పైప్‌లైన్ దెబ్బతినడం కారణంగా సంభవించింది. సివిల్ ,నిర్మాణ పనుల సమయంలో జాగ్రత్త వహించాల్సిన అత్యవసర అవసరాన్ని ఈ సంఘటనలు వెల్లడిస్తున్నాయన్నారు. పైప్‌లైన్ మార్గాలలో స్పష్టమైన రీతిలో రూట్ మార్కర్లు, హెచ్చరిక బోర్డులు ఉన్నప్పటికీ కాంట్రాక్టర్లు పనిని ప్రారంభించే ముందు థింక్ గ్యాస్‌కు తెలియజేయడంలో విఫలమయ్యారని వారు ఆరోపించారు.

# అంధకారంలో రామేశ్వరం

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని రామేశ్వర గ్రామం ఎస్సీ కాలనీ అంధకారంలో మునిగిపోయింది. వీధిలైట్లు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు కురుస్తున్న ఈ రోజుల్లో రాత్రి వేళ బయట అడుగు పెట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషపురుగుల భయం, దొంగతనాల ముప్పు ఇలా ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చూసి చూడనట్లు, "పట్టీ పట్టనట్టే" వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేస్తేనే మా ప్రాణాలకు రక్షణ ఉంటుంది" అని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

## రేపు మండల సహకార బ్యాంక్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న పోలు రామ మోహన్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల సహకార సంఘం సొసైటి చేర్మెన్ గా పోలు రామ మోహన్ రెడ్డి రేపు అనగా గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం తహసిల్దార్ కార్యాలయం కాంప్లెక్స్ లోని సహకార సంఘం కార్యాలయం నందు 9.30 గంటలకు నిర్వహించనున్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మైదుకూరు శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానముల మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ హాజరవుతారని రామమోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాబోయే సొసైటీ చైర్మన్ రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ నా ప్రమాణ స్వీకారానికి మండలంలోని ప్రజలు,అభిమానులు,రైతులు, బంధువులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

## అల్లి సాహెబ్ కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ ఇంచార్జ్ వైయస్మనోహర్ రెడ్డి



**పులివెందుల, మేజర్ న్యూస్ :** పులివెందుల నగిరి గుట్టలోని వైయస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయినటువంటి ఆల్ సాబ్ భార్య అనీఫ్ అమ్మ ఉదయం స్వర్గస్తులైనారు వారి కుటుంబాన్ని పరామర్శించన పులివెందుల మున్సిపాలిటీ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఆల్ గంగాధర్ రెడ్డి కోఆప్షన్ నెంబర్ చంద్రమౌళి నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రసూల్ తదితరులు సానుభూతి తెలిపారు

# సాంబశివరావు జన్మదినోత్సవం సందర్భంగా అన్నదానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** గురుదేవులు అంబుల సాంబశివరావు 77వ జన్మదిన సందర్భంగా భాగ్యనగర్ కాలనీ సాయి బంధువులు హిమ వర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స నిమిత్తం వచ్చు రోగుల బంధువులకి 300 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అన్ని దానాలలో అన్నదానం గొప్పదని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గుండ్లకొండ విజయలక్ష్మి , ఆర్టీసీ కానిస్టేబుల్ గుండ్లకొండ రవి, పురుషోత్తం, రెడ్డి లక్ష్మణ్, దామోదర్, దుర్గ బాబు, అయ్యప్ప, దాతలు పాల్గొన్నారు.

## శివాలయంలో ఘనంగా మృత్యుంజయ హోమం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక అగస్త్యేశ్వరాలయంలో మంగళవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆలయ ఈ.ఓ.మరియు సహాయ కమీషనరు జే.వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ప్రాతః కాలం నుండి స్వామి వారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, విశేషంగా గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత మృత్యుంజయ మహా హోమాలు అర్చక స్వాముల బృందంతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## సొసైటీ బ్యాంక్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న సాంబశివారెడ్డి



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** సోమిరెడ్డిపల్లి సహకార సంఘం అధ్యక్షులుగా ఎల్లటూరు సాంబశివారెడ్డి నేడు అనగా బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమిరెడ్డి పల్లె సహకార సంఘం కార్యాలయం నందు 12.30 గంటలకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా కాబోయే చైర్మన్ సాంబశివారెడ్డి మాట్లాడుతూ నా ప్రమాణ స్వీకారానికి మండలంలోని ప్రజలు,అభిమానులు,రైతులు, బంధువులు అందరూ కూడా తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

# నవజీవన్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** అమ్మా హెల్పింగ్ కువైట్ వారి ఆధ్వర్యంలో అంజలీదేవి పుట్టినరోజు సందర్భంగా కడప నగరంలోని నవ జీవన్ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఆశ్రమంలోని పెద్దలు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని అంజలి దేవి ని ఆశీర్వదించారు. అన్నప్రసాదం ఏర్పాటు చేసినందుకు వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మి దేవి కృతజ్ఞతలు తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం చేయడం తమకెంతో సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రంజిత్, అరవింద్, సాయి రేవంత్ ,సుబ్బయ్య, గిరి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు



# విద్యా క్రీడల కాంబినేషన్‌కి నిదర్శనంగా విద్యార్థుల విజయం

## మూడు స్కూళ్ల నుంచి నలుగురు విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్కి ఎంపిక

**కమలాపురం మేజర్‌న్యూస్ :** విద్యా క్రీడల కాంబినేషన్ కి విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం అని పెద్ద చెప్పలి ఉన్నత పాఠశాల పిడి సునీల్ తెలిపారు మంగళవారం ఆయన మాట్లాడుతూ కమలాపురం మండల పరిధిలో ఉన్న పెద్ద చెప్పలి ఎలిమెంటరీ స్కూల్, వివేకానంద ప్రైవేట్ స్కూల్, అలాగే వేదాస్ పబ్లిక్ స్కూల్‌కి చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబర్చి కడప వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్‌లో ఎంపికయారన్నారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ స్కూల్స్‌కి చెందినవారు ఉండటం గమనార్హం అన్నారు ఈ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల చూపిన ఆసక్తి, కృషి ఫలితంగా ఈ అవకాశాన్ని దక్కించుకోవడం అభినందనీయం.. అన్నారు విద్యార్థుల విజయం పట్ల పెద్ద చెప్పలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి వారికి కొన్ని మెలకువలు చెప్పడంతో ఈ విజయం సాధించినట్లు విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు చెప్పడం జరిగింది వారు హర్షం వ్యక్తం చేశారు..వారు విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమన్న భావనను ఆయన నూరిపోసే విధంగా విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా, సరైన మార్గదర్శనం కూడా అందించారనారు వైయ స్సార్ స్పోర్ట్స్ స్కూల్, క్రీడా రంగంలో ప్రతిభ గల విద్యార్థు లకు తగిన శిక్షణ, వసతులతో పాటు విద్యను సమపాళ్లలో అందిస్తూ అనేక మందిని ఉన్నత స్థాయికి తీసు కెళ్తోందనారు. తల్లిదండ్రుల వారి ప్రోత్సాహం కూడా విజయానికి నిదర్శనం. అని తెలిపారు ఈ విద్యార్థులు అక్కడ పోటీపడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన తెలిపారు.



# అనుమతులు లేని లేఔట్లు క్రమబద్ధీకరణకు అవకాశం

## ఎర్రగుంట్ల పురపాలక కమిషనర్ శేషఫణి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల పురపాలక సంఘం పరిధిలో అనుమతులు లేని లేఔట్లు ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం లేఔట్ రెగ్యులేషన్ స్కీం (యల్ ఆర్ యస్ -2020- సవరణలతో కొనసాగింపు 2025) అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని యర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషఫణి తెలిపారు. ఆ మేరకు జీవో నెంబర్ 134 ఉత్తర్వులు 26.07.2025న జారీ చేసిన విషయాన్ని కమిషనర్ గుర్తు చేశారు. 2025 జూన్ 30 కి ముందు రిజిస్టర్ అయిన అనధికారిక ప్లాట్లు లేఔట్ లు ఈ పథకం కిందికి వస్తాయని తాజా ఉత్తర్వులు మేరకు వాటిని రెగ్యులేషన్ చేసుకొనే వీలుందన్నారు. ముందుగా రూ.10,000 చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆ జీవో వెలువడిన 90 రోజులలోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కమిషనర్ గుర్తు చేశారు. సదరు జీవో నెంబర్ 134 ఉత్తర్వులు మేరకు 45 రోజుల లోపు చెల్లించిన వారికి 10 శాతం, తర్వాత చెల్లించే వారికి ఫీజులు ఐదు శాతం మేర రాయితీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. 14% ఓపెన్ స్పేస్ చార్జీలపై 50% రాయితీ ఇవ్వబడుతుందని కమిషనర్ వివరించారు. ప్రభుత్వం కల్పించిన సువర్ణ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా ప్రజల అవగాహన కోసం ఈ అవకాశానికి సంబంధించిన ఫ్లెక్సీలను పురపాలక యంత్రాంగం ప్రధాన కూడళ్ళు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# ప్రమాదపుటంచున మైదుకూరు ఆర్టిసిబస్టాండ్




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు ఆర్టిసి బస్టాండ్ ప్రమాదపు టంచులో ఉందని ప్రయాణ ప్రాంగణం పై స్లాబ్ పెచ్చులు నశించి పూర్తిగా ఊడి ఏ సమయంలో ప్రయాణికుల మీద పడతుందో భయంగా ఉందని ఆర్టీసీ యాజమాన్యం వెంటనే నూతన ప్రయాణికుల ప్రాంగనం ఏర్పాటు చేయాలని రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షులు అన్నారు. మంగళవారం రైతు సేవా సమితి మైదుకూరు పట్టణ అధ్యక్షుడు కానగూడూరు రామ్మోహన్ ఆధ్వర్యంలో దెబ్బతిన్న ఆర్టీసీ బస్టాండ్ ను పరిశీలించారు. రైతు సేవా సమితి నాయకులు మాట్లాడుతూ మైదుకూరు ఆర్టీసీ బస్టాండ్ ఏర్పడి 32వ సంవత్సరం జరుగుతున్నదని బస్టాండ్ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఎటువంటి మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో బస్టాండ్ ప్రాంగణం బిల్డిం గులు అన్నీ కూడా ప్రమాదపు అంచున ఉన్నయని వెంటనే ఆర్టీసీ యాజ మాన్యం నూతన ప్రయాణికుల ప్రాంగనాన్ని చేపట్టకపోతే ప్రజలతో కలిసి సమస్య పరిష్కారం అయ్యేవరకు రైతు సేవా సమితి ఉద్యమిస్తుందని తెలి పారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ సభ్యులు తిప్పాయపల్ల సుబ్రహ్మణ్యం, చాపాడు మిద్దె వెంకటరమణ పాల్గొన్నారు.

# పలు వీధులలో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

### కుర్చీలకే పరిమితమైన అధికారులు.

### ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రటరీ ఫణి రావు




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పంచాయతీ పరిధి లోని పంచాయతీ నందు పాత వీధి,శ్రీరామ నగర్ , పాత పోస్ట్ ఆఫీస్ వీధులలోని ప్రజలు వ్యర్థాలను వేయుటకు పంచాయతీ అధికారులు చెత్త తొట్లను నిర్మించారు. నిర్మించిన చెత్తతొట్లు పగిలిపోయి ఎన్నో రోజులు కావస్తున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకునే పాపాన పోలేదు. ప్రజలు విధిలేని పరిస్థితిలో ఆ తొట్లలో వాళ్ల వ్యర్థాలను వేస్తున్నారు. వేసిన ఆ వ్యర్థాలను కుక్కలు, పందులు,ఆవులు చిందరవందర చేసి, రోడ్లపైకి లాగడం వలన విపరీతమైన దుర్వాసనతో ఆ వీధుల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దానికి తోడు వర్షం పడడం వల్ల విపరీతమైన కంపుతో అనారోగ్యాలతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ వీధుల గుండా స్కూల్ పిల్లలు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు తదితరులు ఎంతోమంది వెళ్త ఁటారు. పంచాయతీ వారు ప్రతి నిత్యము తొట్లను శుభ్రం చేయకుండా వాళ్లకు సమయం ఉన్నప్పుడు శుభ్రం చేయడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు.పంచాయతీ అధికారులు కుర్చీలకే పరిమితం కాకుండా కనీసం రోజుకు ఒక్కసారైనా వీధులను సందర్శించి తగిన విధంగా ప్రజలకు సేవలు చేయాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రటరీ ఫణి రావు కోరారు.

# అర్హత గల దివ్యాంగులు తిరిగి అప్పీల్‌కు దరఖాస్తు చేసుకోండి

## ఎంపీడీవో రామకృష్ణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దివ్యాంగుల పెన్షన్ అప్పీల్ ప్రక్రియకు అనర్హులుగా నోటీసు అందుకున్న వారు తాము అర్హులమని భావించినట్లయితే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)ను సంప్రదించి, తమ అర్జీని సమర్పించవచ్చు అని శ్రీ రామకృష్ణ తెలిపారు . ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ దివ్యాంగుల పింఛన్లు పోయినవారు మీరు అర్హులని భావిస్తే సదరం సర్టిఫికెట్లతో మీకు సంబంధించిన గ్రామ సచివాలయం నందు అందజేయాలని తెలిపారు. అధికారులు మీ అర్జీని పెన్షన్ పోర్టల్ లో అప్‌లోడ్ చేసి, తదుపరి కార్యాచరణ జరిపించుతారు. షెడ్యూల్ ప్రకారం, మిమ్మల్ని ఆసుపత్రికి హాజరుకావాలని కోరుతూ మరో నోటీసు జారీ చేయబడుతుంది. ఎక్కడ, ఎప్పుడు అనే వివరాలను నోటీసు ద్వారా మీకు తెలియజేస్తారు. మరిన్ని వివరాలకు సమీప గ్రామ సచివాలయ అధికారులను సంప్రదించండి అని ఎంపీడీవో తెలిపారు .

# పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డిని అభినందించిన వైఎస్ జగన్



**కడప - మేజర్‌న్యూస్ :** కడప నగరంలో వైఎస్సార్‌సీపీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న వైసీపీ కడప సౌత్ జోన్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డిని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభినందించారు. మంగళవారం రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి సోదరుడు అనిల్‌కుమార్ రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరైన వైయస్ జగన్ ను పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డిని వైయస్ జగన్ అభినందిస్తూ.. మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాషా, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డి, నగర మేయర్ కె.సురేష్ బాబుల నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. నేతలను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని జగన్ తెలిపారు.

# పోలీసు కుటుంబానికి ఆర్థిక సహాయం



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** చక్రాయపేట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ ఇటీవల అనారోగ్యం తో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఎం.నాగార్జున రెడ్డి కుటుంబానికి జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ అండగా నిలిచి రూ.2.5 లక్షల ఆర్థిక సాయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం వారి సతీమణి జయలక్ష్మి కి అందచేశారు. పోలీస్ సంక్షేమంలో భాగంగా పోలీసు వితరణ నిధి నుండి ఈ మొత్తాన్ని అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ దివంగత హెడ్ కానిస్టేబుల్ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు, అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) కె. ప్రకాష్ బాబు గారు, ఏ.ఓ కె.వెంకటరమణ, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, ఈ.సి మెంబర్ ఏప్రిన్ పాల్గొన్నారు.

# వైవీయూ క్యాంపస్ కళాశాలలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు

## నేటి నుంచి ఆన్లైన్ ధరఖాస్తులు

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం క్యాంపస్ లోని పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలలో పలు కోర్సులలో ప్రవేశానికి ఆన్లైన్లో రిజిస్ట్రేషన్లు బుధవారం నుంచి ప్రారంభం కానున్నట్లు విశ్వవిద్యాలయ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ టి లక్ష్మీ ప్రసాద్ వెల్లడించారు. నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ కోర్సు, నాలుగేళ్ల హానర్స్ కోర్సులైన బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ ఫిజిక్స్, బీఎస్సీ కెమిస్ట్రీ కోర్సులు అలానే ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ కోర్సులైన బయో టెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్, అప్లైడ్ జియాలజీ కోర్సులలో అడ్మిషన్లు ఉంటాయన్నారు. ఈ కోర్సులలో చేరడానికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత చాలన్నారు ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ అడ్మిషన్ మాడ్యూల్ ఫర్ డిగ్రీ కాలేజెస్ ( ఓ ఎ యం డి సి) సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పరిశోధన, అకడమిక్ లో అపారమైన అనుభవం గల అధ్యాపకుల చే ప్రయోగ, పరిశీలనాత్మక విద్యా బోధన ఆధునిక విధానంలో ఉంటుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం అనుసరించి విద్యా బోధన, సెమినార్లు, సింపోజిఎంలు, వర్క్ షాపుల ద్వారా విస్తృత జ్ఞానం పొందే అవకాశం ఉంటుందన్నారు. క్యాంపస్ డ్రైవ్ ద్వారా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. 50వేల పుస్తకాలతో గ్రంథాలయం విద్యార్థులకు అందుబాటులో ఉందన్నారు. బాల బాలికలకు వేర్వేరుగా వసతిగృహాలు ఉన్నాయని తెలిపారు.

# రోడ్డు గుంతలు పూడ్చేందుకు నివేదిక పంపండి

- ప్రధాన రోడ్ల వ్యవస్థ అస్తవ్యస్తం

- ప్రజల్లో అసహనం వ్యక్తం అవుతోందని మండిపడ్డ ప్రజాప్రతినిధులు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** పట్టణ పరిధిలోని ప్రధాన రోడ్లు అస్తవ్యస్తంగా తయారైందని, ఎక్కడ చూసినా గుంతలమయం అయ్యాయని, వీటిపై సమగ్ర నివేదికను పంపి ప్రత్యేక గ్రాంట్ కింద ఆ గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రధాన రోడ్లపై గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నా విషయాన్ని సంబంధిత అధికారి, జడ్పీటీసీ ల దృష్టికి ప్రజా ప్రతినిధులు తీసుకెళ్లారు. దీంతో స్పందించిన జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ సభ్యుల తీర్మానం మేరకు ప్రత్యేక గ్రాంట్ మంజూరుకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లమని సంబంధిత అధికారికీ ఆదేశించారు. గుంతలు పూడ్చేకపోతే ఆ గుంతల రోడ్లపై నిరసన వ్యక్తం చేస్తామని ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, భారతి, మెహతాబ్, రమణమ్మ, పద్మా రాజ్ కుమార్ వెల్లడించారు. అలాగే అర్హులైన వికలాంగులకు నోటిస్ ద్వారా పెన్షన్ తొలగించడం అన్యాయమని, వీరి జీవనానికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, వీటిని పునః పరిశీలించాలని ఎంపిడిఓ కుళాయమ్మ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

# ప్రతి గ్రామానికి ఆర్థిక పరిపుష్టి చేకూరాలి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో సుస్థిర జీవనోపాధులను నెలకొల్పి రైతులకు ఆర్థిక పరిపుష్టి చేకూర్చేలా.. రైతు ఉత్పత్తి సంస్థ (ఎఫ్.పి.ఓ.)లు, స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. గ్రామీణాభివృద్ధి, బ్యాంకింగ్, వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన అంధికారులతో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. జిల్లా అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడవాలంటే అన్ని ప్రాధాన్యతా రంగ శాఖలు సమన్వయంతో కేటాయించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు. ముందుగా అన్ని గ్రామాల్లో సామాజిక స్థితిగతులు, ఆర్థిక స్థితిగతులు, అక్కడ అందుబాటులో ఉన్న వనరులు, వనరులను సద్వినియోగం చేసుకునేందుకు చేపట్టాల్సిన చర్యలకు సంబందించిన ప్రణాళికలు రూపొందించడం.. వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్ని అన్ని గ్రామాల్లో సుస్థిర జీవనోపాధి, ఆర్థిక అభివృద్ధి సాధనకు అవసరమైన చర్యల్లో భాగంగా.. స్వయం సహాయక సంఘాలను, రైతు ఉత్పత్తి సంస్థ (ఎఫ్.పి.ఓ.)లను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. జిల్లాలో 25 సంవత్సరాలుగా గ్రామీణాభివృద్ధి సంస్థ (సెర్ప్) పేదరిక నిర్మూలన కోసం కృషిచేస్తోందన్నారు. 26,965 స్వయం సహాయక సంఘాల ద్వారా 2.62 లక్షల మంది మహిళలు ఆర్థికంగా లబ్ది పొందుతున్నారన్నారు. వివిధ రంగాల్లో విభిధ రకాలుగా జీవనోపాధి పొందుతూ సాధికారత దిశగా అడుగులేస్తున్నారన్నారు. అధికశాతం వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉపాధి పొందుతున్నారన్నారు. స్వయం సహాయక సంఘాలు, ఎఫ్.పి.ఓ. లను ఒకే గొడుగు క్రింద చేర్చి.. ప్రధాన్యత రంగాలకు సంబంధించి అన్ని రకాల వనరులను సద్వినియోగం చేస్తూ ఆయా కుటుంబాలకు ఆర్థిక పరిపుష్టి చేకూర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని గ్రామాల్లో వ్యవసాయం, ఉద్యాన, పాడి పరిశ్రమ, పశు సంపద, పౌల్ట్రీ, మత్స్య సంపద, పట్టుపరిశ్రమ, కుటీర పరిశ్రమలు, వివిధ ఫైనాన్షియల్ కార్పోరేషన్ ల ద్వారా, బ్యాంకుల సహకారం ద్వారా, రైతు సంఘాలు, స్వయం సహాయక సంఘాల ప్రధాన భాగస్వామ్యంతో.. ఒక గ్రామానికి అన్ని రకాలుగా ఆర్థిక పరిపుష్టి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి గ్రామాల్లో సుస్థిర జీవనోపాధి కల్పన పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో బ్యాంకు, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, హార్టికల్చర్, సిరి కల్చర్, ఫిషరీస్, పరిశ్రమల శాఖ, వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన ల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం ఎస్ఎఫ్ఐ

### ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మోహన్ నగర ఉపాధ్యక్షులు శ్రీనివాస్

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కడప నగరంలో చదువు పేరుతో ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజు లు దోచుకుంటున్నారని అదేవిధంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా గల్లీకి ఒకటి విద్యాసంస్థలు ఏర్పరచుకొని విద్యార్థుల తల్లిదండ్రులను రక్తం పీడించేలాగా వేల లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇవన్నీ తెలిసి కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవట్లేదని వారు అన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన 6400 కోట్ల రూపాయల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 ను రద్దు చేసి ప్రైవేట్ ఏయిడెడ్ విద్యాసంస్థల పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ కల్పించే విధంగా జీవోను రద్దు చేయాలి విద్యార్థులకు ఉన్నత విద్యను అవకాశాలు పెంచాలని. ప్రభుత్వాలు మారుతున్న సంక్షేమ హాస్టళ్లు రోజురోజుకు దిగజారుతుంది.సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తల్లికి వందనం ఎలాంటి షరతులు లేకుండా అందరికీ అమలు చేయాలని వారు అన్నారు. అలాగే కొన్ని సంక్షేమ వసతి గృహాలు సొంత భవనాలు ఉన్న కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. చాలావరకు అద్దె భవనాల్లో హాస్టల్లో ఉంటున్నారని వారికి ఎలాంటి ప్రభుత్వం మోసం చేస్తుందని వారన్నారు. ఈ విధంగా ఉంటే విద్యా ర్థులు విద్యకు దూరమవుతారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమ స్యలు పరిష్కారం చేయాలని చెప్పి వారు అన్నారు. అదే విధంగా పాఠశాల విద్యాశాఖ, ఇంటర్ బోర్డులు విద్యార్థి సంఘాలను పాఠశాలల ఆవరణంలోనికి రాకూడదు అంటూ ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాహక్కులకు విరుద్ధమైన ఉత్తర్వులను రద్దు చేయాలని, విద్యార్థుల హక్కులకు నష్టం కలిగే విధంగా ఉన్నాయనీ, కావున ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు



# పిఆర్సి అమలు, ఆర్థిక బకాయిలు చెల్లించాలి

### యూటిఎఫ్ నేత మహేష్ బాబు డిమాండ్



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** పిఆర్సి అమలు, పెండింగ్ ఉన్న డిఎ లు, ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఆ యూనియన్ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలు, పిఆర్సి ని వెంటనే అమలు చేస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా వీటిపై నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నట్లు మండిపడ్డారు. అలాగే కేంద్రం జారీ చేసిన మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ లకు పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించబోమని ఓవైపు చెప్తూ మరోవైపు రకరకాల యాప్ లతో శిక్షణలు, ఫార్మేటివ్ అసెస్మెంట్ పుస్తకాలను పూరించాలనడం మానసిక క్షోభకు గురి చేస్తోందన్నారు. ఉపాధ్యాయ బదిలీలు ముగిసినప్పటికీ రిలీవర్ లేక ఎక్కడికక్కడే ఆగిపోవడం నిరాశ, ఆందోళన నెలకొందన్నారు. బదిలైన ఉపాధ్యాయులను రిలీవ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఉద్యమ కార్యాచరణ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సివి రమణ, చెరుకూరి శ్రీనివాసులు, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సుదర్శన్, ఆడిట్ కమిటీ సభ్యుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో గణేష్ ఉత్సవాలు

### మట్టివిగ్రహాలనే పూజించండి - యూత్ మీటింగ్ లను ఏర్పాటు చేసి అవగాహన కల్పించండి - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో.. వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు శాంతి కమిటీ సభ్యులు సమన్వయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. జిల్లాలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై..జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన.. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మత సామరస్యానికి ప్రతీకగా మన జిల్లా ప్రసిద్ధి చెందింది.. అన్ని మతాల ప్రజల సహకారంతో..అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గణేష్ ఉత్సవాలలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉత్సవాలు విజయవంతం చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ మట్టివిగ్రహాలనే పూజించాలన్నారు. ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వం నిర్దేశించిన మేరకు మాత్రమే సౌండ్ సిస్టం ఏర్పాటుచేసుకోవాలని ఉత్సవ నిర్వాహకులను ఆదేశించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత భద్రతను దృష్టిలో ఉంచుకుని ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతంలో గజ ఈతగాళ్లను, సిద్ధంగా ఉంచాలని మత్సశాఖ అధికారులను ఆదేశించారు. రిస్కీ బోట్స్ ను మేజర్ నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు..బారికేడింగ్, లైటింగ్, శానిటేషన్ చక్కగా ఉండాలని, అగ్నిమాపక యంత్రాలు, పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని, నిమజ్జనానికి వెళ్లే దారిలో, సమీపంలో ఉన్న మద్యం దుకాణాలను మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేటాయించిన విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు గాను ప్రణాళికాబద్ధంగా ముందస్తుగానే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. నిమజ్జనం మార్గంలో కరెంట్ తీగలు, కేబుల్ వైర్ లు అడ్డు రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్సవ విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాల్లో క్రేన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అలాగే.. అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గణేష్ ఉత్సవాలకు సంబంధించి.. ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఎదురైతే.. వెంటనే అధికారులకు, పోలీసు సిబ్బందికి సమాచారమివ్వలన్నారు. అనవసరమైన విషయాలను అత్యుత్సాహంతో.. సోషల్ మీడియాలలో యువత పోస్ట్ చేయడం వంటి చర్యలను అరికట్టేలా శాంతి కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే ముఖ్యంగా యువతకు సెన్సిటివ్ సమస్యలపై స్పెషల్ మీటింగ్ లు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు.ఇందులో యూత్ కమిటీలను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. వినాయక ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీస్ శాఖ ఇచ్చే సూచనలను తప్పక పాటించాలన్నారు. ప్రమాదాలు జరగకుండా నిమర్జనం స్థలాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి.ముందుగా గుర్తించిన ప్రాంతాల్లో మాత్రమే నిమర్జనం జరిగే లాగా అధికారులు చూడాలన్నారు.డివిజన్ స్థాయిలో కోఆర్డినేట్ మీటింగ్ నిర్వహించాలన్నారు.108, మెడికల్ క్యాంపులను ఏర్పాటు వైద్యాధికారులు ఏర్పాటు చేయాలన్నారు.మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించాలన్నారు.గ్రామ పంచాయతీలో ప్రాంతాల్లో వసతులు కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్ శానిటేషన్ పై పూర్తి దృష్టి సారించాలన్నారు.కడప కు సంబంధించి విగ్రహ కమిటీలకు సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

**మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకోవాలి..**

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ..జిల్లాలో అన్ని పండుగలు మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకోవడం అనావతిగా వస్తుందన్నారు జిల్లాలో వినాయక చవితి పండుగను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి భావంతో జరుపుకునేందుకు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, శాంతిభద్రతలకు, మతసామరస్యానికి ఇబ్బంది కలగకుండా వినాయక ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ప్రాంతాల, వీధుల వారీగా ఏర్పాటు చేస్తున్న ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు ముందస్తుగా.. సంబంధిత అధికారుల వద్ద అనుమతులు తీసుకోవాలన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలను ఉత్సవ కమిటీ సభ్యులు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని.. శాంతి కమిటీ సభ్యులను ఎస్పీ కోరారు.సెన్సిటివ్ ప్రాంతాల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉత్సవ కమిటీ ఆర్గనైజర్స్ పూర్తి వివరాలు ఆన్లైన్ యాప్ ద్వారా అప్లై చేసుకోవాలన్నారు.